

వివరాలు లోపలి పేజీల్లో...

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పరీక్షలు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 06, మార్చి 2025 16 పేజీలు




# డామిట్ కథ.. అడ్డం తిరిగింది?

## ఆర్అండ్‌బి ఎత్తు చిత్తయింది


**అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ: ప్రభాతవార్త :** గిరిజన రవాణా ప్రాధాన్య తాంశంగా మంత్రులు, కలెక్టర్లు, సాక్షాత్తూ మాజీ గవర్నర్ తమిళసై వంటి ప్రముఖులు "పూసుగుంట" రోడ్డుకోసం పడ్డ శ్రమకు., ఒకరకంగా రోడ్లుభవనాల శాఖ వారు పరమార్థం లేకుండా చేస్తున్నారా అంటే జరుగుతున్న పర్యవసానాలు అలానే అనిపిస్తున్నాయి. "పెడబ్బుడి రోడ్ నుంచి రాచన్నగూడెం వయా పూసుగుంట" పేరుతో 2024 ఫిబ్రవరిలో అప్పటి కలెక్టర్ ప్రయాంక ఆలా కృషివల్ల "డిఎల్‌సి" అప్రూవల్ విడుద లైన విషయాన్ని ఇప్పటికే చెప్పడం జరిగింది. తదనుగుణంగా బాధ్యతని ఆర్అండ్‌డి భుజానికెత్తుకుని పనులు మొదలెట్టింది. దశా బ్దాల కాలంగా అటవీనిబంధనల మూలంగా ఈ గ్రామానికి రహదారి లేకుండా పోయి, ఇక్కడి ఆదివాసీలు దుర్భరజీవితాన్ని అనుభవిస్తున్న క్రమంలో., ఏదోలా ఇప్పటికైనా ప్రయాణ మార్గం అందుబాటులోకి వస్తుందని సభ్యసమాజమంతా హర్షించింది. ఐతే ఆర్అండ్‌బి పుణ్యమాని..ఆదిలోనే విఘ్నాలు వచ్చిపడ్డాయి. అవేమంటో చర్చిద్దాం.

**గోదావరి ఇసుకని తేకపోవడంతో సమస్యమొదలు**

ఈ మార్గమధ్యలో మొత్తం 3 చోట్ల కల్వర్టుల నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. డిఎల్‌సి అప్రూవల్లో అసలు ఈ కాంక్రీట్ స్ట్రక్చర్‌కే అనుమతి లేదని పరోక్షంగా చెప్పారు. అవి ఇక్కడ అప్రస్తుతం. గిరిజన అవసరాలకోసం ఇలాంటివాటిని చూసీచూడనట్లు పోవాల్సిందే. అందులో వాదోపవాదనలకు ఫిర్యాదులకు ఎట్టిపరిస్థితుల్లోనూ తావు ఉండకూడదు. ఏదోవిధంగా పక్కా రోడ్ అందుబాటులోకి తెచ్చి, వాళ్లని జనజీవన స్రవంతిలో కలపాలి. ఐతే వీటి నిర్మాణం విషయంలో ఆర్అండ్‌బి వారు కాస్త ఓపికతో పర్యవేక్షణ జరిపి ఉంటే ఈపాటికి అవి పూర్తయిపోయేవి. అశ్వారావుపేట డిఈఈ శ్రీనివాసరావుని ఇదే విషయమై ఆమధ్య ప్రభాతవార్త వివరాలు అడిగింది. పూసుగుంట మార్గంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టులకు ఇసుక లీడ్ ఎక్కడిచ్చారని ప్రశ్నిస్తే.,"గోదావరి" అని సమాధానం

2వ పేజీలో...

- అటవీ ఇసుకతో నిర్మాణం కుదరలేదు
- చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- పదేళ్ళనాటి ధరలతో పనులెలా చేస్తారు
- అది వాగుల్లో సరుకేనంటూ కాంట్రాక్టర్ ఒప్పుకోలు
- రివర్‌శ్యాండ్ తెచ్చుకోవాలంటూ ఆదేశాలు
- పూసుగుంట దారికోసం వాడుతున్న గ్రావెల్ ఎక్కడిది
- డిఈఈ ఫోన్ లిఫ్ట్ చేయరు



# దగాకోరు.. దస్త్రాలు

## పన్ను ఎగ్గొట్టేందుకు పంతుళ్ళ దొంగ బిల్లులు

- రూ.కోట్ల ధనం లూటీ
- ట్రెజరీల్లో పెద్దఎత్తున కుట్రలు
- ఇళ్ళే లేని వ్యక్తులకు మరమ్మతు క్లెయిమ్స్
- విదేశీ చదువులంటూ బ్యాంక్ స్టేట్‌మెంట్లు
- పాల్వంచ కేంద్రంగా దందా నడుస్తున్నట్లు అనుమానం
- ఓ జాతీయ బ్యాంక్ పేరుతో ఫేక్‌సర్టిఫికెట్లు
- విద్యాశాఖకే కళంకం తెస్తున్న ప్రబుద్ధులు
- ఐటి నిపుణులు సమగ్ర విచారణ జరిపించాలి

**ఇల్లందు టౌన్ : ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కొందరు బాధ్యతగా వ్యవహరించాల్సిన పంతుళ్ళు., ఆదాయప్పన్ను ఎగ్గొట్టేందుకు తప్పుడు మార్గాల్లో దొంగ బిల్లులు పెట్టి ఖజానాకు రూ.కోట్లల్లో కన్నం వేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. భావిపౌరుల్లో నీతినిజాయితీ పెంపొందించాల్సిన ఈ ప్రబుద్ధులు ఇలా ప్రభుత్వ వ్యవస్థల్ని నిలువునా మోసం చేయడం మాత్రం క్షమించరాని నేరమని ఈ శాఖలోని వారే చాలామంది నొచ్చుకుంటున్నారు. కాసింత ట్యాక్స్ ఆదా కోసం కక్కుర్తిపడుతూ జాతికే ద్రోహం చేస్తున్నారనే అపప్రదని వీళ్ళు మోస్తున్నారు. కిందినుంచి మీదిదాకా ఇదొక పెద్ద మాఫియాగా చెబుతున్నారు. రూ.1.50 లక్షల స్టాండర్డ్

వివరాలు 2 లో..



# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా చర్యలు

**ఖమ్మం, మార్చి 05, ప్రభాతవార్త**

జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యు డి ఐ డి ) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

9వ పేజీలో...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి
- దివ్యాంగులకు అవగాహన సదస్సులో కలెక్టర్

## డామిట్ కథ అడ్డం తిరిగింది?

### (మొదటి పేజీ తరువాయి..)

చెప్పారు. మరి ఇసుక అక్కడినుంచే వచ్చిందా అని వెంటనే రెండవ ప్రశ్న వేస్తే, అవును అక్కడినుంచే తెచ్చామని కాంట్రాక్టర్లు తనకు చెప్పారని అయన అన్న విషయాన్ని ఇంతకు ముందు సంచికలోనే చెప్పాం. అంటే బాధ్యతగా దగ్గరుండి పర్యవేక్షించలేదనే విమర్శకు తావు దొరికింది. తగిన సిబ్బంది లేకున్నా ఈ విభాగం చాలా శ్రమిస్తున్న విషయాన్ని కూడా అంగీకరిచాలి. కానీ ఇంతటి ప్రధానమైన అటవీ ప్రాంతాల నిర్మాణంలో జాగ్రత్తగా ఉండాలి కదా. ఈమాట మేము చెబుతున్నది కాదు, ప్రతీ మెటీరియల్ బయటినుంచి తెచ్చుకోవాలని ఖమ మ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డే ముందస్తు సూచన చేశారా లేదా ? మరి రిజర్వ్‌ఫారెస్ట్‌లోని వాగులు చెరువుల్లోని ఇసుకని ఈ పనులకోసం పెద్దఎత్తున సేకరిస్తుంటే, ఇది విధానం కాదని ఇంజనీర్లు ఎందుకు అడ్డుకోలేకపోయారు ? మాస్టేట్ బ్యూరోతో ఓ కాంట్రాక్టర్ మాట్లాడుతూ.,"వాగులు చెరువుల్లోని ఇసుకని సేకరించామని, ఇలాంటి వాటికి అనుమతులు ఎందుకు వస్తాయి సార్" అన్నారు. అంటే అది గోదావరి ఇసుక కాదని ఆయనే ధృవీకరించారన్నమాట. ఈ చిన్న అంశంలో ఆర్అండ్‌బి వారు జాగ్రత్త పడి ఉంటే ఇప్పుడు ఈ పనులు ఇలా నిలిచిపోయి ఉండేవి కాదుకదా.

#### కాంక్రీట్ వర్కులకు నదుల ఇసుకే శ్రేష్ఠం

కాంక్రీట్ వర్కులకు నదుల్లోని ఇసుక మాత్రమే శ్రేష్ఠమని, వాగులు వంకల్లో సరుకు అంత ఉపయుక్తంగా ఉండదని, ఎస్ఎస్‌పి జర్నల్ ఆఫ్ సివిల్ ఇజనీరింగ్ స్పెషల్ ఇష్యూ(మార్చి–2018) లోని అనేక ఛాప్టర్లలో శాస్త్రీయంగా వివరించారు. జర్నల్ఆఫ్ టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ కోసిక్ వారు దీనిపై ప్రత్యేక సెలెక్టెడ్ సై ంటిఫిక్ పేపర్స్ సమర్పించారు. సాలీనా ప్రపంచ వ్యాప్తంగా 15నుంచి18 బిలియన్ టన్నుల కాంక్రీట్ ఉత్పత్తి అవుతుండగా, నదుల్లో పేరుకువచ్చే ఇసుకనే ప్రపంచ దేశాలన్నీ వినియోగిస్తున్నట్లు అందులో చెప్పారు. 35శాతం వాల్యూమ్ నిష్పత్తిలో ఇసుక అనేది కాంక్రీట్‌లో కలుస్తుంది. అందువల్ల దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని నదుల్లోని నీటి ఒరవడి వేగంగా ఉన్నప్పుడు ఇసుక రేణువుల సమీకరణ(క్యూబికల్ పార్టికల్స్) సమగ్రంగా ఉంటుందని అందులో పేర్కొన్నారు. ఆ పార్టికల్ గురుత్వాకర్షణ (గ్రావిటి) సాంద్రత (డెనిసిటి) ల భౌతిక అంశాల శాస్త్రీయధృవీకరణతో బాటు, ఈ అణువుల గుణకం(కోఫిసెంట్) వక్రత (కర్వేచర్) ల్లో యూనిఫామిటీ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా నదుల ఇసుక "సిసి" 0.96 తోనూ., "సియు" 2.11 తోనూ యూనిఫామిటీ కోఫిషియంట్ అంటే సమాన భైతిక విలువలు కలిగి ఉంటాయని, ఈ నాణ్యతలేవీ వాగులు వంకల్లో పేరుకున్న ఇసుకలో కనిపించవని ఎస్ఎస్‌పి యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ప్రపంచం మొత్తానికీ ఓ శాస్త్రీయ దిశానిర్దేశం చేయడాన్ని ఇక్కడ మనమంతా గమనించాలి.

ఆర్అండ్‌బి వారూ ఇప్పుడు చెప్పండి. నదుల ఇసుకని దగ్గరుండి ఎందుకు తెప్పించలేకపోయారు. మీ ఎస్టిమేషన్లో మీరే స్వయంగా లీడ్ రాసుకున్నారు కదా. వాగుల్లోని ఇసుకని వాడకూడదని మీకు తెలిసినంతగా మాకెవ్వరికీ తెలిసే అవకాశం లేదుకదా. పైగా రాచ్చన్నగూడెం వైపునుంచి నడుస్తున్న ఎర్త్‌వర్క్ గ్రావెల్ నాణ్యత, అదెక్కడినుంచి తెస్తున్నారో కూడా ఓ సారి మీరు సరిచూసుకోకపోతే గిరిజనులకు ఇంతకన్నా ద్రోహం మరోటి ఉండదు. ఏవివరం కావాలన్నా సంప్రదించాలనుంకుంటే ఈ శాఖ ఇంజనీర్లు "ఫోన్‌లిఫ్ట్‌చేయరు". దీంతో సమస్య తీరుతుందనుకోవద్దు. మరింత పెరుగుతుంది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే.,గుట్టుచప్పుడు కాకుండా నాణ్యతలేని ఇసుకతో పనికానిచ్చేసి మమ అనిపించేద్దామనుకున్నారు. ఆ వాగుల్లోంచి తెచ్చిన ఇసుక నాణ్యత చాలా ఘోరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. పూసుగుంట గ్రామ సమీపంలోని పెద్దచెర్వునుంచి కూడా పెద్దఎత్తున ఇసుకని తవ్వేసి తరలించారు. ఇందులో మట్టేఉందో ఇంకేముంటుందో గమనించే పరిస్థితే లేదు కదా. ఈ పరిస్థితుల్లో ప్రభాతవార్త కథనాలతో పనికిమాలిన ఇసుకతో పనులు చేయడం కుదరలేదు. డామిట్ కథ అడ్డం తిరిగింది.

## దగాకోర్ దస్త్రాలు

### (మొదటి పేజీ తరువాయి..)

డిడక్షన్ తదుపరి ఇతరత్రా పడే ఇన్‌కం ట్యాక్స్‌నుంచి తప్పించుకోడానికి వీళ్ళు దొంగ బిల్లులు సృష్టిస్తున్నారని సమాచారం. కొందరు ఉపాధ్యాయులు, ట్రెజరీ విభాగం చేతులు కలిపి ఇలాంటి దోపిడీకి పాల్పడుతున్నారట. కొందరు డ్రాయింగ్ ఆఫీసర్లే ఇందుకు ప్రధాన సూత్రధారులనే ఆరోపణలు వీధినపడుతున్నాయి. వీరు వారి పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఇంతటి దగాకోర్‌తనానికి తెగబడుతున్నారంటూ ప్రచారం జరుగుతున్నది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి.

#### లేని ఇళ్ళకూ దొంగ మరమ్మతులు

ఇన్‌కంట్యాక్స్ మినహాయింపు పొందేందుకు ఆదాయంలో ఖర్చు చూపించడం పరిపాటి. ఇది సాధారణ ప్రక్రియే. ఐతే దొంగ బిల్లులు అడ్డంపెట్టి ఎగ్జెమ్షన్ పొందితేనే నేరం. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల అనేకమంది ఇలానే తప్పుడు మార్గాల్లో ఆర్థికశాఖకు వెన్నుపోటు పొడిచినట్లు తెలుస్తున్నది. అసలు ఇళ్ళే లేని కొందరు వ్యక్తులు తమ గృహాలకు మరమ్మతులు చేయించామని బిల్లులు సమర్పించి మోసం చేశారట. ఇళ్ళు నిజంగా ఉన్నవారు కూడా తరచూ ఇలానే వాటికి రిపేర్లంటూ ఫేక్ డాక్యుమెంట్లు పెట్టేసి లబ్ధిపొందుతున్నారని సమాచారం. ఐతే గృహ మరమ్మతులే చేయించి ఉంటే అందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనేక నిమయ నిబంధనలున్నాయి. ప్యానల్ ఇంజనీర్ల ఎస్టిమేషన్లు, ఖర్చుకు సంబంధించి వారి ధృవీకరణలు, అనివార్యం. ఇవేమీ లేకుండానే పంతుళ్ళు తమ సెల్ఫ్‌డిక్లరేషన్లు చూపించేసి, కేవలం రెవెన్యూ స్టాంప్ కాగితాలతో మినహాయింపులు పొంది డబ్బు దండుకున్నారట. అంతేకాదు ఎవరివద్దో అప్పుతీసుకుని పనులు చేసుకున్నట్లు సర్టిఫికెట్లు సమర్పిస్తున్నారని చెబుతున్నారు. ఇదే నిజమైతే ఆ అప్పులు ఇచ్చినవారు ఆ ఆదాయాన్ని లేదా ఆ వివరాలను తమ వార్షిక ఆదయప్పన్ను రిటర్న్‌లో పొందుపరిచారా అనేది కూడా ప్రధానం. కొందరు గరిష్ఠంగా రూ.4లక్షల అప్పులు తెచ్చినట్లు చూపిస్తున్నారనే ఆరోపణలుండగా, అప్పులిచ్చినవారెవరూ ఈ వివరాలను తమ రిటర్న్‌లో చూపలేదట. ఇదిలా ఉంటే పాల్వంచ కేంద్రంగా ఓ జాతీయ బ్యాంకు నుంచి బోగస్ బా ్యంక్ అక్కౌంట్ స్టేట్లుమెంట్లను కూడా పుటి ్టస్తున్నట్లు తెలుస్తున్నది. పిల్లలను విదేశాలకు పంపడానికి అక్కౌంట్లలో రూ.30లక్షల గరిష్ఠ నిల్వ చూపాలనే నిబంధన కారణంగా, అసలా ఖాతాలో కానీ లేకున్నా ఇలా తప్పుడు స్టేట్‌మెంట్లు బయటకు వస్తున్నాయనే వార్త ఆందోళన కలిగిస్తున్నది. ఆ స్టేట్‌మెంట్లు చూస్తే నిజంగా బ్యాంకువారే ఇచ్చినట్లు ఉంటాయని తెలిసింది. మరి ఇంతపెద్దఎత్తున దొంగల ముఠా చెలరేగిపోతుంటే, చాలా ఏళ్ళుగా దందా నిర్విఘ్నంగా సాగుతుంటే వ్యవస్థలకు నిద్ర ఎలా పడుతున్నదో అర్ధంకాదు. ముందుగా ట్యాక్స్ కట్టేసి తర్వాత ఆడిటర్ ద్వారా ఎక్స్‌పెండేచర్ చూపించి అదికారికంగా ఐటి రిటర్న్ పొందడమనేది రూల్. కానీ ఇలా తప్పుడు మార్గాల్లో మోసం చేస్తే వీళ్ళని ఏమనాలి.

#### లక్షకి 2వేల లంచం

ప్రతీ లక్ష రూపాయలకు సబ్‌ట్రెజరీల్లో రూ.2వేల లంచం ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇందులో కిందనుంచి మీది దాకా చాలామంది హస్తాలున్నాయట. ఏటా మార్చి నెల్లో విద్యాశాఖనుంచి పంతుళ్ళు సమర్పించే ఇలాంటి క్లెయిమ్స్‌మీద నిఘాపెట్టి లోతుగా విచారణ జరిపిస్తే గుట్టంతా బయటపడుతుంది. సోషల్ ఆడిటింగ్‌లో అప్పుడప్పుడు ఐటి నిపుణులు చాలామందిని ఇప్పటికే పట్టుకుని వాళ్ళకి పెనాలిటీలు విధించిన ఉదంతాలున్నాయి. ఇలా ర్యాండమ్‌గా కాకుండా, మొత్తం ప్రతీ క్లెయిమ్‌నీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆ బిల్లులు నిజమా కాదా అనేది తేలిస్తే దొంగలముఠా కూసాలు కదులుతాయి.

## ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 5*

నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన వివియం పాఠశాలలో నేడు బుధవారం నాడు ఉద్దీపన వివియం ఎయిడెడ్ పాఠశాల నందు స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు వివిధ హోదాలలో వారికి కేటాయించబడిన పోస్టు లను సమర్ధవంతంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన అడ్వైజర్ డాక్టర్ కె.ఎన్. ఆనందన్ విద్యార్థుల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించు



కుంటారని మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుటకు ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వపరి పాలన కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు బహుమతులను ఆనందన్ సార్ అందించారు. దినోత్స వం లో ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థు లు ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు మినిస్టర్, కలెక్టర్, డీఈవో ఎంఈఓ మరియు ఇతర పోస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య ఉద్దీపన అకాడమీక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ఉపాధ్యాయులు రామయ్య జీవన్ సోనీ హారతి నాగజ్యోతి నందన తదితరులు పాల్గొన్నారు

## నకరికల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** నకిరేకల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 08,09,05 వార్డులో రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ ౣచెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, శితిదిళీ ౣచెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నల పావని శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ బిక్షం రెడ్డి వెంకన్న సైదులు గౌడ్ వెంకటరెడ్డి డాక్టర్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పబ్లిక్ పరీక్షలపై మండల స్థాయి అవగాహన సదస్సు

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం




**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పై మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్ని, అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని శినిగి కి వేతనం అందజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఈఓ నాగయ్య పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్ రావు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ నాగయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాదగిరి యాసారపు వెంకన్న సుకన్య శ్రీనివాస్ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దయ్య కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 5** ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తొండ్లాయి గ్రామ మాజీ ఎంపీటీసీ చింత దేవమ్మ భర్త చింత పెద్దయ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుంది

**చిట్యాల, మార్చి 5, ప్రభాతవార్త**

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు, మండల విద్యాధికారి సైదా నాయక్, ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు. పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ నాగరాజు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ , క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని, క్రీడలు సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ ధర్మ, పాఠశాల డైరెక్టర్, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏఓ పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు.

# వీకేఓసి ప్రైవేటీకరణ ఆపాలి...

**- 3వ రోజుకు చేరిన నిరసన కార్యక్రమాలు**

**- ఆర్‌సిహెచ్‌పీలో నిరసన తెలిపిన కార్మికులు**





*రుద్రంపూర్, మార్చి 5 - ప్రభాతవార్త:* కొత్తగూడెం ఏరియా ఆర్‌సిహెచ్‌పీలో వీకేఓసీ ప్రైవేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ నాయకులు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ గట్టయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మల్లికార్జున రావు హాజరయ్యారు సమావేశంలో మాట్లాడుతూ... వీకేఓసిలో ఓబీతో పాటు బొగ్గు వెలికి తీసే పనులు కూడా ప్రైవేటు కాంట్రాక్టుకు అప్పజెప్పే ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. 12/3 సెటిల్మెంట్ ప్రకారం బొగ్గును పర్మనెంట్ కార్మికులతో మాత్రమే తీయించాలనే అగ్రిమెంట్ ఉన్నదని యాజమాన్యం గనుక ప్రైవేటీకరణ కోసం అగ్రిమెంట్ లను తుంగలో తొక్కి ముందుకు పోతే గుర్తింపు కార్మిక సంఘంగా తీవ్ర పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ వీరాస్వామి మాట్లాడుతూ... గతంలో 2003లో సర్ఫేసు మైనర్‌లను అనాడు జాతీయ సంఘంగా గుర్తింపు సంఘం గా తీవ్ర కార్మిక వర్గ పోరాటాలు చేసి వాటిని అడ్డుకున్న చరిత్ర తమ ఏఐటీయూసీ యూనియన్‌కి ఉన్నదని కావున యాజమాన్యం ప్రైవేటీకరణ ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య మాట్లాడుతూ.. ప్రైవేటీకరణ ను యెట్టి పరిస్థితుల్లో అడ్డుకునే శక్తి తమ యూనియన్‌కి ఉన్నదని, ప్రైవేటీకరణ విషయమై కార్మికులను కొత్తగూడెం ఏరియా వ్యాప్తంగా చైతన్య పరుస్తూ ముందుకు పోతున్నామని ఇప్పటికే జికేఓసి, వర్క్ షాప్ లలో సమావేశాలు నిర్వహించి నిరసనలు తెలిపామని మిగతా డిపార్టుమెంటు గనులలో కూడా ఆందోళనలకు సిద్ధం అవుతున్నమని కార్మికులు ఈ విషయంలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ మల్లికార్జునరావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి వీరాస్వామి, వైస్ ప్రెసిడెంట్ కే రాములు, సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య, వర్కుషాఫ్ పీట్ సెక్రెటరీ మధు కృష్ణ, స్టోర్ పిట్ సెక్రెటరీ శ్రీనివాస్, ట్రేడ్స్ మన్ ఏరియా గౌరవ అధ్యక్షులు సాంబమూర్తి, ఏరియా ఆఫీస్ బేరర్స్ బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, ఆర్ సి హెచ్ పి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సురేందర్, పిట్ కమిటీ సభ్యులు రాంచందర్ ,సోల నాగేశ్వరావు, బాగం మురళి, గోపికృష్ణ, మురాద్, మురళి,రమేష్, వంశీ, ఆర్ సి హెచ్ పి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రుక్కీతండా పంచాయితీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన డీఎల్‌పీవో





*కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:* వేసవికాలంలో మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్‌పీవో ఆర్.రాంబాబు కోరారు.100శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని అన్నారు.కామేపల్లి మండలం రుక్కీతండా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయితీ రికార్డులను తనిఖీచేశారు.నర్సరీని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మౌళిక సదుపాయాలను కల్పించాలని అన్నారు.కంపోస్ట్ షెడ్డు, స్మశాన వాటికను కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రవీందర్, మండల పంచాయితీ అధికారి పి.ప్రభాకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఎండి ఫజల్, సిబ్బంది మేకల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా ఏ. సురేష్‌బాబు బాధ్యతలు స్వీకరణ





*తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త* తల్లాడ ఎంపిడిఓగా ఏ. సురేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దిక్షితా రైనా ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న ఏ. సురేష్‌బాబును ఎంపిడిఓగా ఉత్తర్వులు జారీచేయడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూపర్డెండ్ వాణిశ్రీ, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంయు కృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్‌లు కృపావరం, సిహెచ్. రాజు, ఏపిఎం, ఏపిఓ కోటయ్యలు ఎంపిడిఓను సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించగానే ఎన్నాళ్ళో నుండి ఎదురుచూస్తున్న ఎంపిడిఓగా చేయాలనే తన కోరిక నేటితో నెరవేరిందని సురేష్‌బాబు తన మిత్రుల వద్ద వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ సిబ్బందిని ప్రజలకు తమ పరిధిలో పనులను చేయడంలో నిర్లక్ష్యం చూపవద్దని, ప్రతి అధికారి జవాబుదారీగా పనిచేయాలని కోరినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఎంపిడిఓను మర్యాదపూర్వకగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తక్షణమే ఎస్ఆర్ఎస్పి నీరు విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలి

*మునగాల మార్చి 5 ప్రభాతవాత్త* క్షణమే ఎస్సారెస్పీ కాల్వకు నీరు విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంటలను స్థానిక పార్టీ నాయకుల తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడు తూ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో గద్దెఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిలువునా ముంచింద న్నారు. ఒకపక్క మూడు పర్యాయాలుగా రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సారెస్పీ కాలువలో నీరు ఉన్న వాటిని విడుదల చేయడం లో నిర్లక్ష్యం వహించడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయ న్నారు. వేల రూపాయలు పెట్టుబడి తో చేసిన పంటలు పొట్ట దశకు వచ్చేసరికి నీరు లేక ఎండిపోతున్నాయ న్నారు. ఎకరాకు 30000 ఖర్చు చేసి వేసిన పంటలకు నీరు లేక ఎండిపోవడంతో రైతులు లబోదిబో మంటు న్నారు. సాగునీటి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దంపతులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారన్నారు కోదాడ నియోజకవర్గ రైతుల సమస్యలు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి కంటికి కనిపించకపోవడం బాధాకర మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రహదారు లు దిగ్బంధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోగరు. రమేష్ కందిబండ సత్యనారాయణ, సుంకర అజయ్ కుమార్, ఎలక వెంకటరెడ్డి,పాశం లక్ష్మా రెడ్డి, సోమిరెడ్డి, దొంగరి శ్రీనివాస్, నాగిరెడ్డి ,ఉ డుం కృష్ణ , రామయ్య, గడ్డం లింగయ్య, సైదా, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నరేష్ మృతి పట్ల పలువురి నివాళి



*కూసుమంచి, మార్చి 5 (ప్రభాతవార్త ) :* గట్టు సింగారం గ్రామానికి చెందిన తోడేటి నరేష్ అకాల మృతి పట్ల పలువురు నివాళులర్పించారు. బుధవారం నరేష్ స్వగృహం గట్టుసింగారంలో వారు నరేష్ మృతదేహానికి పూలమాలవేసి అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణానికి చెందిన తోడేటి లింగరాజు యాదవ్ మాట్లాడుతూ నరేష్ తాను దురదృష్టవశాత్తు అకాల మరణం పొంది మన నుంచి భౌతికంగా దూరమయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. నరేష్ నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రనిధికి దానం చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో నరేష్ భౌతికంగా మన నుంచి దూరమైన ఆయన మరో ఇద్దరికి తన నేత్రాల ద్వారా చూపుని ఇచ్చి సజీవుడయ్యాడన్నారు. చిన్న వయసులోనే చనిపోవడం ఆ తల్లిదండ్రులకు ఆ బంధువులకి తీరని లోటు ఈ విధంగా ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగినది. ఈ కొడుకులేని లోటు తీర్చలేనిది ఆ తల్లిదండ్రులకి మంత్రిగారు కాన్స్ ంట్ అయిన గట్టుసింగారం గ్రామంలో ఆ తల్లికి ఏదైనా ఒక ఉపాధి చూపించి ఆ సహాయ పడగలను కోరుచున్నాము. కార్యక్రమంలో అ ఖిలభారత యాదవ మహాసభ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ చంద్రకాని పొన్నయ, చంద్రాకని శ్రీను, మేకల నాగేశ్వర రావు, సురేష్ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సంతాపం ప్రకటించారు.

## ముచ్చర్ల, కామేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కేవీ ఇంటర్ లింక్ లైన్ ప్రారంభం



*కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ నుండి కామేపల్లి సబ్ స్టేషన్‌కు మధ్య 33కేవీ ఇంటర్ లింక్ లైన్ ను ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసచారి బుధవారం ప్రారంభించారు.ఈ లైన్‌తో ముచ్చర్ల సబ్ స్టేషన్‌కు కామేపల్లి సబ్ స్టేషన్‌కు ఆల్టర్‌నెట్ సప్లై అందించడం జరిగిందని తెలిపారు.ఏలాంటి అవంతరాలు వచ్చిన ఈ లైన్‌తో ఒక సబ్ స్టేషన్ నుంచి ఇంకొక సబ్ స్టేషన్‌కు ఫవర్ తీసుకొనే వెసులుబాటు కలుగుతుందన్నారు.మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన సంబంధిత కాంట్రాక్టర్ కొరివి నరేష్ సకాలంలో అట్టి పనులను పూర్తి చేయడం జరిగింది.సొంత మండలం కావడంతో విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక దృష్టి సారించి నాణ్యత ప్రమాణాలతో నిబంధనలకు అనుగుణంగా పనులను చేపట్టి కాంట్రాక్టర్ పూర్తి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అతని కృషి,పట్టుదలను సైతం అభినందించారు.ఈ కార్యక్రమం డిఈ ఎన్.రామారావు, కె.హీరాలాల్, ఏడిఈలు వైవీ ఆనంద్‌కుమార్, ఏ.కళ్యాణ చక్రవర్తి, ఏఈ ఎన్.శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం రానున్న డిప్యూటీ సీఎం.

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మం రానున్నారు. ఉదయం 9:30 గంటలకు ఆయన ముందుగా ముదిగొండ చేరుకుంటారు. హెలికాప్టర్లో వస్తున్న ఆయన అక్కడ స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని ఆ తరువాత ఖమ్మం చేరుకుంటారు. ఒక వివాహ వేడుకలో పాల్గొన్న తర్వాత ఆయన ఇటీవల గుండెపోటుతో మరణించిన తన వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసరావు దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని శ్రీనివాసరావు కు నివాళులర్పిస్తారు. ఉదయం 10:45 గంటల నుండి 11:45 గంటల వరకు అంటే ఒక గంట పాటు ఖమ్మంలోనే గడుపుతారు . ఆయన ఖమ్మం నుండి బయలుదేరి హైదరాబాదు వెళ్తారు.

## భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శులు మాట్లాడుతూ... ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబందించిన ముడిసరుకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజలకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి పిఎస్పీడీ పేపర్ పరిశ్రమ గేటు ముందు సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను విడుదల చేసిందని, వేతనాల నినాశాస్త్రీయంగా చేశారు పాత వీడియోను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ట్ జీరో లో నయా పైసా పెంచలేదు అని ఆరోపించారు. అందులో భాగంగా ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి అసంఘటిత రంగా కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల కన్వీనర్ కందుకూరి నాగేశ్వరావు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు ఎస్ కే పాషా, ఎం వెంకటరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థుల ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ పునాదులు

**-ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం పట్టుదలతో శ్రమించి చదువులలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వారి ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ అన్నారు. బుధవారం లక్ష్మీనగరం రేగుబల్లి 1 గిరిజన బాలికల పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై రేగుబల్లి 01, గౌరవరం, ముంగువాయి బాడువ, రేగుబల్లి 02, దుమ్ముగూడెం ఎస్టి వసతిగృహానికి చెందిన 8,9,10 తరగతులకు చెందిన 487 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మణెమ్మ మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ శాఖలో విద్యను అభ్యసిస్తున్న 8 , 9 ,10 తరగతులకు చెందిన విద్యార్థులు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడాలనే వారి ఆలోచనలకు పదును పెట్టేందుకు ఐటిడిఎపిఓ బి రాహుల్ ప్రత్యేక చొరవ తీసుకొని కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారు భవిష్యత్తులో ఎలా స్థిరపడ్డారో వారి ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు ఆలోచనలను వారి నుండి అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం ఒక గోల్ పెట్టుకుని శ్రమించి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి, ఎస్పై వెంకటప్పయ్య, దుమ్ముగూడెం వైద్యాధికారి పుల్లారెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారలు, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా సాయిబాబా అష్టమ వార్షిక మహోత్సవం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం, సారపాక లోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారక సాయిబాబా వారి మందిరంలో అష్టమ వార్షిక మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా కన్నులు పండుగ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము ,9 గంటలకు లక్ష్మి గణపతి ,దత్త సాయి ,మన్యు సుప్త సహిత ఆయుష్య హోమము , నవగ్రహ ,లక్ష్మి నారాయణ హోమము ,11:30 గంటలకు సాయిబాబా వారికి భక్తుల స్వహస్తాలతో పూలాభిషేక కార్యక్రమం ,మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి , అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు . సాయంత్రం ఐదున్నర గంటలకు మేళ తాళాలతో కోలాటాలతో ఎంతో ఆనందంగా బాబా వారి సారపాక పురవీధుల్లో రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సాయిబాబా పై నమ్మకంతో ఆలయంలో 11 ప్రదక్షిణాలు చేసి తమ న్యాయమైన కోరికలను ఒక చీటీ పై రాసి కోరికల డబ్బాలు వేసినచో అతి కొద్ది కాలంలో తమ కోరికలు తీరుతున్నాయని భక్తులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మందడి హనుమంతరావు, సింగమనేని విజయభాస్కర్ రావు, ఇండ్ల శ్రీనివాసరావు , అక్కర భాస్కరాచారి, కొత్తపల్లి సత్యనారాయణ, తీగల జీవన్ రెడ్డి ,కొడవటి రాంబాబు , రాట్నాల రామకృష్ణ, రామారావు, కృష్ణారావు, వేటగాని వెంకటేశ్వరరావు, మద్దాల గిరి మరియు భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మొదటి రోజు ప్రథమ సంవత్సర పరీక్ష ప్రశాంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జనరల్ విభాగంలో 135 మందికి గాను 6 గురు గైర్హాజర్ కాగా ఒకేషనల్ విభాగంలో 76 నందికి గాను 32 మంది గైర్హాజరు అయ్యారు.మొత్తం 217 మందికి గాను 38 మంది గైర్హాజర్ కాగా 173 హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ వై. మల్లికార్జునరావు గారు తెలిపారు. స్థానిక పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష ప్రారంభం సమయం నుండి నుండి చివరి సమయం వరకు సీఐ, ఎస్సైలు పర్యవేక్షించారు.స్థానిక తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.



## చర్ల మార్కెట్ ఛైర్మన్ గా ఇర్పా శ్రీను

**-వైస్ చైర్మన్ గా పూనెం రాంబాబు**

**-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

చర్ల : మార్చి 5, ( ప్రభాతవార్త )



చర్ల ( నూగూరు ) వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇర్పా శ్రీను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.వైస్ చైర్మన్ గా పూనెం రాంబాబుతోపాటు మరో పదహారు మంది మెంబర్లను నియమించింది.వీరిలో పిఏసిఎస్ చైర్మన్ డిస్ట్రిక్ మార్కెటింగ్ ఆధికారి ఏడిఏ స్పెషల్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారు.

## పోదెం వీరయ్య గారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్యకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని దుమ్ముగూడెం కాంగ్రెస్ మండల కమిటీ కార్యవర్గం కోరారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ .. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో గత 35 సంవత్సరాలుగా కొనసాగుతూ .. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా నమ్మిన కాంగ్రెస్ పార్టీ కి విధేయుడుగా ఉంటూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 50 కోట్లు మంత్రి పదవి కూడా ఇస్తామని చెప్పిన ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ ఫిరయించకుండా కొనసాగారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతూ నాయకులుకు కార్యకర్తలుకు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. అధిష్టానం ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉన్న



వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా. కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా, మండల ఉపాధ్యక్షులు, తెల్లం హరికృష్ణ, మెట్టుపల్లి నటరాజ స్వామి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ గడ్డ వెంకటేశ్వరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిరపు అప్పల రెడ్డి, గడ్డం బాలాజీ,డింగి సందీప్ రెడ్డి, పాయం తిరుపతిరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలి

**-పరిమి శ్రీనివాసరావు**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పొదెం వీరయ్య పార్టీ కు అండగా ఉన్నారని ఆయన అన్నారు .అటువంటి నిజాయితీగల నాయకుడికి యంయల్ సి కేటాయించి సముచిత స్థానం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు.

# అమృత హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

**- ఈ నెల 6,7,8,9 తేదీల్లో రూ.1499కే ఆరు రకాల విలువైన వైద్య సేవలు**

**- జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- అమృత ఆస్పత్రి అధినేత డాక్టర్ బాబురావు**

కొత్తగూడెం, మార్చి 5 – ప్రభాతవార్త:




ప్రస్తుత సమాజంలో నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఏ ఆస్పత్రికి వెళ్లినా వేలకు వేలు డబ్బులు వెచ్చించక తప్పడం లేదు.. కానీ సమాజ సేవలో తమవంతు బాధ్యతగా అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత సేవలు అందిస్తూ విలువైన వైద్య సేవలను అతి తక్కువ ధరలకే అందిస్తోంది. కేవలం రూ.1499కే టోటల్ బాడీ చెకప్ చేయడం జరుగుతుందని యాజమాన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 7,8,9,10 తేదీల్లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి 6 రకాల విలువైన వైద్య సేవలను కేవలం రూ.1499కే ఉచిత ఓపి మందుల పై పది శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ బాబురావు చెప్పారు.ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశంతో అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ ప్రముఖ పల్మోనోలోజిస్ట్ డాక్టర్ బాబురావు మెడికల్ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామన్నారు. రూ 6500 విలువగల అనేక రకాల వైద్య పరీక్షలు కేవలం రూ 1499 కే చేస్తున్నారు. ఇందులో ఉచిత కన్సల్టేషన్, జనరల్ చెకప్, షుగర్, థైరాయిడ్, లివర్, కిడ్నీ, న్యూట్రిషన్, ఖరీదైన హార్మోన్స్ మొదలైన వైద్య పరీక్షలు అత్యంత తక్కువ ధరల్లో చేయనున్నారు. ఈ వైద్య పరీక్షల శాంపిల్స్‌ను 7,8 తేదీల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరిస్తారు. రిపోర్ట్స్ 9, 10 వ తేదీల్లో ఉచితంగా ఓపి చూడనున్నారు. మందుల పై 10 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తున్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ఇంతకు ముందు కోయ గూడెలలలో మెడికల్ క్యాంపులు, ఉచిత మందులు, నిత్యవసరాలు సైతం అందించారని ఇప్పుడు మెడికల్ మెగా హెల్త్ క్యాంపు అమృత హాస్పిటల్ లో నిర్వహించనున్నరని ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బాబురావు కోరారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు...

**- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పరీక్షలు**

**- తొలిరోజు 9446 మంది హాజరు... 493 మంది గైర్హాజరు...**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 5 – ప్రభాతవార్త:





తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 7532 మంది విద్యార్థులకు గాను 7284 మంది విద్యార్థులు హాజరుకాగా 248 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2407 మంది విద్యార్థులకు గాను 2162 మంది విద్యార్థులు హాజరవుగా, 245మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ కలిపి మొత్తం 9939 మంది విద్యార్థులకు 9446మంది విద్యార్థులు హాజరవుగా 493 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి.

# రైతు కుంటుంబంపై భారం పడకుండా ఉండేందుకే ప్రతి రైతుకు సొసైటి ద్వారా ఇన్సూరెన్స్

కొత్తగూడెం టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:

రైతు కుంటుంబంపై భారం పడకుండా ఉండేందుకే ప్రతి రైతుకు సొసైటి ద్వారా ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం కార్యాలయంలో మండె చేతుల మీదుగా సొసైటి లో రుణం తీసుకొని ఇటీవల మరణించిన రైతులు నిమ్మలగూడెం గ్రామానికి చెందిన తుంపురి సక్కయ్య, చిమ్నతండ గ్రామనికి చెందిన భూక్య హర్జ్య కుటుంబ సభ్యులుకు ఒక్కొకరికి ఇన్సూరెన్స్ అమౌంట్ రూ. 50,000 చొప్పున మొత్తం ఇద్దరికి కలిపి లక్ష రూపాయలు ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మట్లాడతూ... కొత్తగూడెం సొసైటి అప్పు తీసుకొన్న ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ ఉంటుందని, ఒక వేళ రైతు మరణిస్తే, రైతు కుంటుంబం పై రుణ భారం పడకుండా ఇన్సురెన్స్ పథకం ద్వారా రూ. 50,000 ఇవ్వటం జరుగుతుందని తెలియజేసారు. అలాగే కొత్తగూడెం సంఘం అప్పు తీసుకొన్న ప్రతి రైతు మార్చి 10 కల్లా వడ్డీ చెల్లించాలని తద్వార కేంద్రప్రభుత్వం ఇచ్చే 3 శాతం రాయితీ వర్తింసూందని తెలియజేసారు. రుణం తీసుకొన్న ప్రతి రైతు వడ్డీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆడిట్ సినియర్ ఆఫీసర్ కె అధినారాయణ, సొసైటి డైరెక్టర్ బండి అమృతరావు, రైతులు దోంచారాపు శ్రీనివాస్‌రావు, నక్క ముత్యం తదితర రైతులు పాల్గోన్నారు.



# కమ్యూనిటీ హాల్స్‌లో బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయించాలి

రుద్రంపూర్, మార్చి 5 – ప్రభాతవార్త:



కార్మిక ప్రాంతమైన సత్తుపల్లి నందు కమ్యూనిటీ హాల్ను త్వరగా పూర్తి చేయాలి, సత్తుపల్లి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు శుభకార్యాలు చేయాలంటే చాలా ఇబ్బంది అవుతున్నందున వారు ఐఎన్టియుసి నాయకులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ దృష్టికి తేవడం జరిగింది. అలాగే వీ.కే 7 ఓసిపి ప్రాజెక్ట్ అంశాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుతో మాట్లాడడం జరిగింది, రుద్రంపూర్ సి.ఈ.ఆర్ క్లబ్, గౌతమ్ పూర్, రామవరం నందు కమ్యూనిటీ హాల్ నందు ఆధునీకరణ పను లను శుభకార్యాలకు అవసరాల నిమిత్తం పూర్తి అయినవి, కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉన్నవి,ముఖ్యంగా రుద్రంపూర్ సి ఈ.ఆర్.క్లబ్ గౌతమ్‌పూర్, రామవరం కమ్యూనిటీ హాల్ నందు వాటర్ కొరకు బోరింగ్, పంపు మోటార్స్, మరియు రామవరం కమ్యూనిటీ హాల్ నందు ఏసీలు బిగించాలి అలాగే పార్కింగ్ సమస్య ఎక్కువ ఉన్నందున పార్కింగ్, బౌండరీ చుట్టూ వాల్ పై మేష్ ఏర్పాటు చేయాలని అన్నారు. వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది, అలాగే దొంగలు వాటర్ ట్యాపులు ఎత్తుకుపోయే అవకాశం ఉంది, ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

జూలూరుపాడు, మార్చి 5 – ప్రభాతవార్త:



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు జేపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్షా సామాగ్రి ప్యాడ్లు జామెంట్రీ బాక్సులు ఇడుపుల రాజు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ... ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇడుపుల రాజు సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్సులు అందజేయడం పట్ల ఆయన అభినందించారు. సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు., పి రామనాథం. జి వెంకటేశ్వర్లు. ఎల్ ఎస్ వి పటేల్. బి కృష్ణ. కే లలిత, వి శకుంతల, బి సునీత, ఉదయ, సేతు, జీ రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**- విలేఖరుల సమావేశంలో కాపు సీతాలక్ష్మీ**

కొత్తగూడెం టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:



కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి సర్వే పేర్లతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేస్తున్నారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు... అలవి గానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని, కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి సర్వే పేర్లతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.మహిళలకు రూ.2,500, 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థికి స్కూటీ ఇస్తానని, కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తానని ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి మోసం చేశారని విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 వ తేదీ లోపు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి పోస్ట్ కార్డు లు రాసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తోగరు రాజశేఖర్, వేముల ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. హుస్సేన్, రామిళ్ల మధు బాబు, లావుడ్య సత్యనారాయణ, మూడ్ జయరాం, జీ.శ్రీనివాస్, సురేందర్, మద్దెల సుధీర్, షమ్మి, ఖాజా, రాణి, భారతి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొండయ్య మృతికి నివాళులర్పించిన సాబీర్‌పాషా

లక్ష్మీదేవిపల్లి, మార్చి 5 – ప్రభాతవార్త:



సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ భావన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాలుగోన్నా నాయకులు గుంటి రాజయ్య, లాల్ మియా, వాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్,అనుమాల రాజు, అనుమాల రవి,సంకినేని నర్సింహ,అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం రాము, చెక్క కోటేశ్వరరావు, గుంటి మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొడ్డుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ )మిడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు తదితరులు వున్నారు.

## రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయండి

జూలూరుపాడు, మార్చి 5 – ప్రభాతవార్త:

ఈనెల 11న ఖమ్మంలో రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వల్లోజి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ... రాయల సుభాష్ చంద్రబోస్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అతను చనిపోయే వరకు న్యూ డెమోక్రసీ నాయకుడుగా అజ్ఞాత జీవితంలో ఉండి చివరి వరకు న్యూడెమోక్రసీ నాయకుడుగా ఉండి అనుకోకుండా జరుగుతున్న సమావేశంలో బ్రైన్ స్ట్రోక్ వచ్చి చనిపోవడం జరిగినది. ముమ్మాటికీ నూ డెమోక్రసీ నాయకుడు కొద్ది మంది మా నాయకుడని ప్రచారం చేసుకుంటున్నారు అది సరి అయినది కాదు అతను ప్రాణమున్నంతవరకు నూడెమ్మక్రిసి పార్టీని ఎన్ని భిన్నభిప్రాయాలు ఇచ్చిన చీలకుండా చీలికకు వ్యతిరేకంగా పార్టీని ఒక తాటిపై నడిపేడని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా నడిపించడంలో ప్రధాన పాత్ర పోషించాడని రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను న్యూడెమోక్రసీ ముందుకు తీసుకుపోతుందని ప్రతిఘటన పోరాటాలను ఆయన ఉన్నంతవరకు వేకతాటిపై నడిపించారని రాయల సుభాష్ చంద్రబోస్ కు కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీలు విప్లవ జోహార్ లార్పిస్తూ ఖమ్మంలో ఈ నెల 11న వర్ధంతి సభను జరపాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సభను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ, ఎస్ కే కాసిం పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఆకాశవాణి లో సబ్జెక్టుల వారీగా విశ్లేషణ

కొత్తగూడెం టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:

ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం 100.1 మెగా హెడ్జ్ పై టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం సబ్జెక్ట్ నిపుణులతో సబ్జెక్ట్ వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేస్తుందని ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రసారం చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా, ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం పరీక్షలలో మెలుకువలు తెలియజేస్తూ విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడానికి, సబ్జెక్టుల వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. పరీక్షల తేదీల్లో ఉదయం 10 గంటల నుండి ఆరోజు సబ్జెక్టులకు సంబంధించి విశ్లేషకులతో పరిచయ కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లి, దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా సబ్జెక్టు, ప్రసార సమయ వివరాలు వెల్లడించారు.తెలుగు (6.3.2025) ఉదయం 10 గంటలకు. హిందీ (7.3.2025) ఉదయం 10 గంటలకు, ఇంగ్లీష్ (10.3.2025) ఉదయం 10 గంటలకు, గణిత శాస్త్రం 11.03.2025 ఉదయం 10 గంటలకు, ఫిజికల్ సైన్స్ (12.3.2025) ఉదయం 10 గంటలకు, బయోలాజికల్ సైన్స్ (13.3.2025) ఉదయం 10 గంటలకు, సాంఘిక శాస్త్రం (15.3.2025) ఉదయం 10 గంటలకు ప్రసారం అవుతుందని తెలిపారు.

## జాతీయస్థాయి పోటీల్లో కూడా సత్తా చాటాలి

**- అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

పాల్వంచ టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. పాల్వంచలోని ఖేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి మార్చి2వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన స్టేట్‌మీట్‌లో సత్తా చాటారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విక్రాంత్, హర్ష, ఆరుషి, కృష్ణవర్మలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, కోచ్ కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారమే భోజనం అందించాలి

**- ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి**

పాల్వంచ టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:

ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. ఈరోజు లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హాస్టల్ పరిశీలించి బుధవారం మెనూ ప్రకారం విద్యార్థులకు కోడిగుడ్డు



పెట్టవలసి ఉండగా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించడం జరిగింది, అయితే బర్డ్ ఫ్లూ కారణంగా ప్రభుత్వ నుండి వచ్చిన సర్కులర్ కారణంగా పెట్టలేదని కేర్ టేకర్ పాషా వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేయడం జరిగింది. భోజనాల ఎలా ఉంటున్నాయని విద్యార్థులను తో మాట్లాడటం జరిగింది. స్టోర్ రూమ్ లో కూరగాయలు, సరుకులు, సాయంత్రానికి తయారు చేస్తున్న స్నాక్స్, వంటగది పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి. అనిల్, వైస్ ప్రిన్సిపల్ అన్వేష్, ఏపీవో పోరండ్ల రంగా, కళాశాల సిబ్బంది నాగేశ్వరరావు, సరోజ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేటీపీఎస్ 5, 6 దశలలో భద్రత పై అవగాహనా ర్యాలీ

పాల్వంచ టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:



ఈ నెల4వ తేదీ నుంచి 10 వ తారీకు వరకు జరుగుచున్న 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు ఆధ్వర్యంలో కర్మాగార సేఫ్టీ విభాగం వారు కర్మాగారంలో సేఫ్టీ ర్యాలీ నిర్వహించి కార్మికులకు భద్రత పై అవగాహన కల్పించటం జరిగినది. ఈ సందర్భంగా సీఈ ప్రభాకర రావు మాట్లాడుతూ... భద్రత యొక్క ప్రాధాన్యతను, అవసరాన్ని వివరించటం జరిగినది. అలాగే కర్మాగారంలోని ప్రతి ఉద్యోగి విధిగా భద్రతా సూత్రలను పాటిస్తూ భద్రతా పరికరాలను ధరించాలని తద్వారా మన సంస్థ, కర్మాగారం, అలాగే కార్మిక, ఉద్యోగుల కుటుంబాలు సుఖ శాంతులతో మనగలుగుతాయని వివరించటం జరిగినది.ఈ కార్యక్రమంలో సేఫ్టీ కమిటీ చైర్మన్, ఎస్ఈ ఏడీఎం వెంకటేశ్వర్లు, ఎస్ఈలు సత్యనారాయణ, కృష్ణ, మొక్షవీర్, డిప్యూటీ సీసీఏ రామారావు, సేఫ్టీ డీఈ సమ్మయ్య, ఏడీఈలు నాగయ్య, శేష సాయి, మహేష్ , నాగరాజు, రజిని భద్రతా విభాగపు కార్మికులు, ఆర్టిసన్‌లు, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు, భద్రతా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.




## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

**- పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు మీడియం ఒకేషనల్ జి.ఎఫ్.సి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రంలో చంద్రుగొండ కేజీబీవీ కళాశాల విద్యార్థులు, అన్నపురెడ్డిపల్లి మండలంలోని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని చెందిన విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. 241 మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎగ్జామ్ నిర్వాణ సూపరెంటెంట్ వి కవిత, పరీక్షలను పర్యవేక్షించారు. ఎగ్జామ్స్ సెంటర్ ను తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, పరిశీలించారు.

## త్రివేణి కిడ్స్ పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా ఫన్ ఫెస్ట్ వేడుకలు...

పాల్వంచ టౌన్, మార్చి 5 – ప్రభాతవార్త:



స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపల్ జి.నేతాజీ ఆధ్వర్యంలో కిడ్స్ ఇంచార్జ్ కవిత ప్రైమరీ ఉపాధ్యాయులు సమక్షంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఖమ్మం పట్టణానికి చెందిన డాక్టర్ ల్యాంి సదన్ సిద్ధార్థ్ (జనరల్ మెడిసిన్ ఖమ్మం) ముఖ్యఅతిథిగా విచ్చేయగా, పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సిఆర్‌టి కాట్రగడ్డ మురళీకృష్ణలు కలిసి దేవత విగ్రహాలకు దీపారాధన గావించి పూలమాలలు వేసి పిల్లల్ని ఉద్దేశించి చక్కని విషయాలను ప్రస్తావించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ సిహెచ్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన ఎంఎల్ఏ

దమ్ముపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :



మండలంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పలు ప్రభుత్వ విద్యాసంస్థలను, వైద్యశాలలను ఆకస్మికంగా బుధవారం తనిఖీలు చేశారు. వాటిలో భాగంగా గండుగులపల్లిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలను,పార్కలగండి ఆశ్రమ పాఠశాలను, పట్వారిగూడెం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ముందుగా పార్కలగండి పాఠశాలలో పదవ తరగతి పరిక్షలు సమీపిస్తున్నందున విద్యార్దులు ఏవిధంగా పరిక్షలకు సిద్ధమవుతున్నారనే విషయాలను పరిశీలించారు. నేటి నుండి ఇంటర్మీడియేట్ పరిక్షలు ప్రారంభం ఐన సందర్భంలో విద్యార్దులకు పలు సూచనలు అందించారుఏకలవ్య పాఠశాలలో విద్యార్దులకు సక్రమంగా మెనూ అందుతుందా..?లేదా అనే విషయాలను విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. పార్కలగండిలో సక్రమంగా పదవ తరగతి విద్యార్దులకు పోషక ఆహారం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రికార్డులను పరిశీలన చేశారు. పరిక్షల సమయంలో ఏ విద్యార్థికూడా ఆప్సెంట్ కాకుండా ఉపాధ్యాయులు తగు విధంగా జాగ్రత్తలు వహించాలని కోరారు. తదుపరి పట్వారి గూడెం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించి , వైద్యసిబ్బంధి గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశాలకు మందుల సరఫరా సక్రమంగా ఉందా..? లేదా..? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి అందుబాటులో ఉండాలని, గిరిజన ప్రాంత వాసులకు వైద్యులనే దేవుళ్ళుగా భావిస్తారని , నిత్యం అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని కోరారు. ఎప్పుడైనా ఆకస్మికంగా ఇలా తనిఖీలు చేపడతానని, ఫిర్యాదులు వస్తే క్షమించేది లేదని వైద్యులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదుల ఉపన్యాస పోటీలు విజయవంతం

కొత్తగూడెం లీగల్, మార్చి 5 – ప్రభాతవార్త:

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ పిలుపు మేరకు 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నాడు విజయవంతం అయ్యాయి. కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాలులో జి.కె.అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన 30 మంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. గాదె సునంద స్వాగతం పలికిన ఈ పోటీలను రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కన్వీనర్ చందాల శైలజ, రాష్ట్ర కో కన్వీనర్ వై.మంజులత ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ఎన్. ప్రతిభ కూడా పాల్గొన్న ఈ పోటీలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యురాలు అడపాల కస్తూరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆర్తి మక్కడ్ కు ప్రధమ, జి.నాగస్రవంతి కి ద్వితీయ, కె.ఆర్.వి. నీలవేణికి తృతీయ బహుమతులు లభించాయి. కాగా మొదటి మూడు స్థానాలతో సమాంతరంగా పోటీ పడిన ఎన్.ఉషారాణి, జి.శాంత, దాసరి కవిత, ఎం.సంధ్య లకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. లా విద్యార్థిని పి. శరణ్య, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లావణ్యలకు కూడా కన్సోలేషన్ బహుమతులు లభించాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.శివరాం ప్రసాద్, జిలా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. సత్యనారాయణ, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా నాయకులు పి.కిషన్ రావు, కె.పురుషోత్తం రావు, కె.పుల్లయ్య, ఆర్.రామారావు, డి.రవి కుమార్, జి.కాంతయ్య, , ఎం.డి.సాదిక్ పాషా తదితరులు విజేతలకు, అతిథులకు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ. రవి కుమార్, పి. రామారావు, టి.రమేష్ తదితరులు సహకరించారు. దాసరి కవిత వందన సమర్పణ చేసారు.



# డిప్యూటీ సీఎం భట్టి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎర్రుపాలెం, మార్చి 5, ప్రభాతవార్త:



ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50పడకల ఆసుపత్రిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ మాట్లాడుతూ 50పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ.22కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని, దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. ఖమ్మం, విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు లభించనున్నాయన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో వేల కుటుంబాలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, వివిధ అనుబంధ, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తాం

ఎర్రుపాలెం, మార్చి 5, ప్రభాతవార్త:




రైతాంగ సమస్యలు పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం పార్టీ రైతుసంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడారు. సాగునీరు లేక ఎండిపోతున్న వరి, మొక్కజొన్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే మిర్చికి మద్దతు ధర కోసం ఆహారపంటగా గుర్తించాలని, ఖమ్మంలో మిర్చిబోర్డు ఏర్పాటుకోసం షరతులు లేకుండా రూ.రెండులక్షల రుణమాఫా, సాంకేతిక లోపంతో ఆగిపోయిన అయ్యవారిగూడెం సొసైటీ రైతుల రుణమాఫీ, కాస్రాతో సంభందం లేకుండా రైతుభరోసా, భూ సమగ్ర సర్వే కోసం సన్నవడ్లకు బోనస్, రెండో జోన్‌గా మార్చి సాగర్‌జలాలతో చెరువులను నింపాలని, అర్హులైన రైతులందరికి పెండింగ్ పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చేవరకు నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఐబీ డీఈ సాంబశివరావు మాట్లాడుతూ కట్లేరుకు సాగర్‌జలాలు వచ్చే పరిస్థితి కన్పించటం లేదని అయినా ఇక్కడున్న పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాగర్‌జలాలను కట్లేరుకు విడుదల చేసేలా కృషిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ ఉషశారదాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు నల్లబోతు హనుమంతరావు, నాగులవంచ వెంకట్రామయ్య, గామాసు జోగయ్య, దివ్వెల వీరాంజనేయులు, షేక్.నాగూల్‌మీరా, లాలా, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, వెంకటనారాయణ, రాములు, కోట రాములు, కొండెపాటి గురవయ్య, అమరయ్య, అనుమోలు కోటేశ్వరరావు, సామినేని సుబ్బారావు, నారెడ్ల బాలకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.







# శ్రీపాల్ రెడ్డి విజయం పై సంబరాలు

బోనకల్ ప్రభాతవార్త:



నల్గొండ, వరంగల్,ఖమ్మం పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో బుధవారం బోనకల్లో పిఆర్టియు నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో తమ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అంకితభావంతో పనిచేస్తారని స్పష్టం చేశారు . ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శాసనమండలిలో తన గొంతును వినిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా మండల నాయకులు రత్న కుమార్,కాంతారావు, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, గుత్తా శ్రీనివాసరావు, కొనకంచి రామ్మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, రవికిరణ్, రాజేష్, రామారావు, చిలక విద్యాసాగర్, పగడాల రవి,కిరణ్ మై పావని, మోనిక, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలను పర్యవేక్షించిన తాసిల్దార్, ఎస్ఐ

బోనకల్ ప్రభాతవార్త :



బోనకల్ మండల కేంద్రంలో గల గవర్నమెంట్ జూనియర్ కళాశాలయంలో నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి అట్టి పరీక్షలను మండల తాసిల్దార్, మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఇంటర్మీడియట్ అనేది జీవితంలో ఒక మలుపుని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు జీవితంలో స్థిరపడతారని కావున విద్యార్థులు అందరూ కష్టపడి పరీక్షలు రాసి తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు ఏం పేరు నలిని అంటారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


# బోనకల్ మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్

బోనకల్ ప్రభాతవార్త :



బోనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమును పటిష్టంగా అమలు చేయడం కోసం స్థానిక తాసిల్దార్ పున్నం చందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి బోనకల్ మండలంలో కేంద్రంలో గల ప్లాట్ ను ఎల్ఆర్ఎస్ స్కీం కింద ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి




**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి**

**ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి**

**దివ్యాంగులకు అవగాహన సదస్సులో కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 05, ప్రభాతవార్త**

జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యు డి ఐ డి ) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చుడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. 1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు. యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



## బౌద్ధ స్తూపం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి**

**అదనపు కలెక్టర్‌కు వినతి**

**ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త**

ఖమ్మంజిల్లా లోని నేలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అలాగే బౌద్ధ బిక్షవులు వచ్చినప్పుడు బస చేయడానికి కావలసిన గదులు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలనీ ఇప్పటివరకు పెండింగ్ లో వున్న లక్షల రూపాయల విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి బౌద్ధ బిక్కు బుద్ధిస్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు సద్ధా రక్కితః, బిక్కు ప్రజ్ఞానంద విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్లో బుధవారం అధనం కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, రాజకీయ నాయకులను, అనేక సార్లు కలిసి విన్నవించిన గాని పట్టించుకోవడం లేకపోగా. బౌద్ధ స్తూపం అభివృద్ధి కొరకు 2.5 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినాగాని ఇంతవరకు అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలిపారు. బౌద్ధ స్తూప అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . మార్చి 15 నుండి జరిగే భీమ్ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోబౌద్ధ ఉపాసకలు నందిగామ రాజ్ కుమార్ దగ్గుపాటి రమాదేవి, ఈధయ్య, స్వేరోస్ శ్రీకాంత్, గద్దల ప్రవీణ్, కొమ్ము రవి, అక్బర్, సాయి, శ్రవణ్, వాసు, సందీప్, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ బహుజనులు బౌద్ధ ఉపాసకలు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం

**ప్రారంభించిన జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు**

**క్రైమ్ ఖమ్మం మార్చి5 ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలో జిల్లా పోలీస్ కళ్యాణ మండపం లో బుధవారం పోలీస్ కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ప్రారంభించారు, వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది సభ్యులకు కంటి పరీక్షలు నిర్వహి ంచారు, అనంతరం కమిషనర్ మాట్లాడు తూ పోలీసు సిబ్బందికి ఆరోగ్యపరమైన కంటిచూపు కోసం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు, కంటి చూపు సక్రమంగా సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, పోలీసులు విధి నిర్వహణలో వారి యొక్క కంటి ఇబ్బంది కలక్కుండా మెరుగు పరుచుకోవాలన్నారు, ఈనెల 12వ తేదీ వరకు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటూ వివిధ రకాల కంటి చూపుతో బాధపడుతున్న వారందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో వైద్యులు శివరాం, రాజేష్ ,జితేందర్, సాయి కృష్ణ, అఫ్సర్, ఆర్మీ రిజర్వ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లు ,నరసయ్య , సుశీల్ సింగ్, పోలీస్ సిబ్బంది హాస్పిటల్ వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాదిగ ఉపకులాలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ఖమ్మంలో మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ**

**ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త:**




మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్, ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు బుధవారం ఖమ్మంలో మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఫెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11 రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏ బి సి డి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎంఎల్ఏ లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాది గ కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల రాజేష్, నాగభూషణం, బెల్లంకొండ రవి, తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు


# మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు

**- మావోయిస్టులు వద్దు అభివృద్ధే ముద్దు, శాంతియుత జీవనమే మన జీవన హక్కు అంటూ పోస్టర్లు**

పినపాక ప్రభాత వార్త, మార్చి 5:

మండల పరిధిలోని వలస ఆదివాసి గోత్తికొయా గ్రామాలైన మల్లారం, మద్దులగూడెం, ఎర్రకుంట, చింతలపాడు, సుందరయనగర్ లో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు బుధవారం స్థానికంగా కలకలం రేపుతున్నాయి. తాజాగా వెలసిన పోస్టర్లు మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో ఉండటం గమనార్హం.వాల్ పోస్టర్ లో "శాంతియుత జీవనం మన హక్కు" "అనుమానితుల సమాచారం ఇద్దాం పోలీసులకు సహకరిద్దాం" "మావోయిస్టులు వద్దు అభివృద్ధి ముద్దు" అంటూ పేర్కొన్న పోస్టర్లు ఆదివాసీ గ్రామాల్లో దర్శనమిచ్చాయి. వాల్ పోస్టర్ లు ఖితెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ఖి పేరుతో వెలవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఇంత కాలం గుంభనంగా ఉన్న ఆదివాసీ ఏజెన్సీ గ్రామాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలవడంతో వలస ఆదివాసి గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.





# మణుగూరులో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**- 432 మంది విద్యార్థులకు గాను 401 మంది హాజరు**

**- 31 మంది గైర్హాజరు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5ః

మణుగూరు మండల కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియల్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మణుగూరులో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా తొలి రోజు మొదటి సంవత్సరం 432 మంది విద్యార్థులకు 401 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 31 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 262 మంది విద్యార్థులకు గాను 249 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 13 మంది గైర్హాజరు అయ్యారు. కృష్ణవేణి జూనియర్ కళాశాలలో 170 మంది విద్యార్థులకు గాను 152 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 18మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు సీఎస్‌లు తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల వద్ద మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులతో పాటు ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల మేరకు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు తరలి వచ్చారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహించారు.



# మేముసైతం మిత్రమండలి సేవలు అభినందనీయం

**- మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5 ః




మణుగూరు ప్రాంతంలో మేముసైతంమిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమని మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు 220కేవీ సబ్‌స్టేషన్ ఏరియాలోని మేముసైతం కార్యాలయం వద్ద ఫ్రీజర్‌బాక్సు అందజేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్ సూచనలతో పాల్వంచకు చెందిన బి.సీతారాములు ఆర్థికసహాయంతో నిరుపేదల కోసం ఫ్రీజర్‌బాక్సు ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ట్రస్ట్‌కన్వీనర్ దోసపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగి మల్లిఖార్జున్, మిట్టపల్లి గోపి, ప్రదీప్, రాబిన్‌కుమార్‌పిల్లై, జగన్మోహన్, చిలుకూరి రామారావు, తమ్మిశెట్టి వాసు, నర్సింహా, సురేష్, సైదులు, అమూల్ శ్రీను, అరవింద్, పసునూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

**- మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5 ః



విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతిలు అన్నారు. బుధవారం వారు గుట్టమల్లారం గ్రామంలోని ట్రైబల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీని సందర్శించి పరిశీలించారు. తొలుత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పిల్లల విద్యా, ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, మంచి ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయాలి

**- మణుగూరు పట్టణంలో భిక్షాటనతో వినూత్న నిరసన**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5 ః



మణుగూరు మున్సిపాలిటీ అధికారులు తనకు అన్యాయం చేస్తున్నారని, తనకు రావాల్సిన ఉద్యోగాన్ని ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ రావుల కుమారస్వామి అనే వ్యక్తి బుధవారం మణుగూరు పట్టణంలో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముగ్గురు అధికారుల కనుసన్నల్లలోనే మున్సిపాలిటీ నడుస్తుందని, ప్రశ్నించినందుకు తనకు ఉద్యోగం ఇవ్వకుండా వికలాంగుడినైన తనపై కక్షసాధిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.




# మహిళలకు క్రికెట్ పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 ః




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని భద్రాద్రి స్టేడియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు బుధవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తాయని, మహిళల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సింగరేణి ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడాపోటీలకు మహిళల నుంచి విశేషస్పందన లభించడం సంతోషదాయకమన్నారు. ఈనెల 8న మహిళా దినోత్సవం వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలు అమలుచేయాలి

**- అధికారులు సమిష్టిగా శ్రమించాలి**

**- జిల్లా ముఖ్యకార్యనిర్వహణ అధికారి పి.నాగలక్ష్మి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5 ః



సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను అమలుచేయాలని జిల్లా ముఖ్యకార్యనిర్వహణ అధికారి పి.నాగలక్ష్మి అన్నారు. ఆమె బుధవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను వేగవంతంగా అమలుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో సమిష్టిగా శ్రమించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, పీఆర్‌ఏఈ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి5 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బుగ్గ గ్రామంలో నిక్షయ్‌సివిర్ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రేడియోగ్రాఫర్ లహరి, రాంప్రసాద్, కృష్ణ, రవి, ప్రేమ్, సుజాత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ తెరుచుకున్న 'నిఘా' నేత్రాలు

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరులో పలు చోట్ల ప్రధాన రహదారులపై సిసి కెమెరాలను పునరుద్దరించారు. గతంలో పలువురి సహకారంతో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు నాలుగేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో



పని చేయకుండా పోయాయి. అప్పటి నుండి వాటి పునరుద్దరణ దిశగా మళ్లీ ధృష్టి సారించలేదు. కాగా ఇటీవల గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఈ క్రమంలో మళ్లీ పలువురి సహాయ సహకారాలతో పట్టణ ప్రధాన రహదారిపై పలుచోట్ల నిఘా నేత్రాలను ఏర్పాటు చేసారు. కాకుంటే ఈసారి వైరింగ్‌తో కాకుండా వైఫై ఆధారంతో ఈ సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇప్పటి వరకు 12 కెమెరాలను బిగించడం జరిగిందని, మరో రెండు బుల్లెట్ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇందుకొరకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిసి కెమెరాల వల్ల పట్టణంలోని జాతీయ రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాలు, చోరీ సంఘటనలకు సంబంధించి దర్యాప్తుకు ఎంతో ఉపయోగముంటుందని అన్నారు. ఈ సిసి కెమెరాలకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అధికారులు


గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రంలో కొత్తగూడ మండలానికి చెందిన ఎంజెబిపి కళాశాల విద్యార్థులతో పాటు గూడూరు జూనియర్ కళాశాల, మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. తొలిరోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 232 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో 5గురు గైర్హాజరైనట్లు సెంటర్ సూపరిండెంట్ పరుశురాములు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ పరీక్షా కేంద్రాన్ని బుధవారం డిఐఓ మదార్, గూడూరు తహసిల్దార్ శ్వేతలు వేరువేరుగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

ఈ వేసవిలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ, గ్రామపంచాయతిల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జెడ్పీ సిఇఓ డి పురుషోత్తం కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయా శాఖల అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు అంశాలపై సమీక్షించారు. మంచినీటి సరఫరాకు సంబంధించి ఎక్కడ ఏ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నా వెంటనే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులను కూడా సిద్దం చేసి ఉంచుకోవాలన్నారు. పైపు లైన్లలో లీకేజీలు గుర్తించి వెంటనే వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఇక మండలంలో ఇందిరమ్మ గృహాల మంజూరు కొరకు అర్హులైన వారి జాబితాలను రూపొందించడంలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రభుత్వ మార్గ నిర్దేశనాలు, నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ఈ విషయంలో పంచాయతి కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, భగీరథ డిఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఇజిఎస్ సామాజిక తనిఖీ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై చేపట్టిన 15వ సామాజిక తనిఖీ ప్రక్రియ బుధవారం నాటితో ముగిసింది. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో 2023 ఎప్రిల్ నుండి 2024 మార్చి మాసాంతం వరకు సుమారు రూ.19 కోట్ల నిధులతో చేపట్టిన ఉపాధి పనులపై ఈ సామాజిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా గత నెల 17 నుండి ఈనెల 3 వరకు గ్రామాల వారీగా విలేజ్ సోషల్ ఆడిట్ బృందం పనుల తనిఖీ చేపట్టి గ్రామసభలు నిర్వహించారు. ఆ తర్వాత ఈనెల 4 నుండి మండలస్థాయి హియరింగ్ చేపట్టారు. రెండవ రోజు కూడా ఈ తనిఖీ చేపట్టిన డిఆర్‌డిఓ మధుసూధన్‌రాజు ధృష్టికి సోషల్ ఆడిట్ బృందం పలు అభ్యంతరాలను తెచ్చింది. వీటిల్లో 37 గ్రామపంచాయతీల పరిధిల్లో గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.1.52 లక్షలు రికవరీకి ఆదేశించినట్లు తెలిసింది. పొనుగోడు, పడమటితండా గ్రామపంచాయతీల పరిధిలో ఎలాంటి అభ్యంతరాలను గుర్తించలేదు. ఈ సామాజిక తనిఖీలో అంబుడ్స్‌పర్సన్ ఆడెం, ఎపిఇ మన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ వీరస్వామి, ఎపిఓ బన్సీలాల్ పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోతున్న మిర్చి రైతులకు కనీస మద్దతు ధర రూ.30 వేలు వరి ధాన్యానికి కింటాకు రూ.500 బోనస్ ప్రకటించి ఆదుకోవాలని బుధవారం చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మిర్చి రైతులు, వరి రైతుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి మానె రామకృష్ణ, చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావులు మాట్లాడుతూ మండలంలో మిర్చి వ్యవసాయం ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని, మిర్చి ధర ఒక్కసారిగా తగ్గిపోవడం, సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం తో మిర్చి రైతులు అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మిర్చి ధర క్వింటా కు 30 వేలు మద్దతు ధర ప్రకటించి వరి ధాన్యానికి కింటాకు 500 బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం పార్టీ మండల కో కన్వీనర్ అయినవోలు పవన్, మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్, అజీజ్, నాతాని రాము, పంజా రాజు, కాకి అనిల్, కోరం నాగేంద్ర, తడికల బుల్లేబ్బాయి, కారం కన్నారావు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్, మహిళా అధ్యక్షురాలు త్రివేణి, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య, వీర జయమ్మ, తోటమల్ల సుజాత, వేములవాడ కృష్ణార్జున రావు, కుంజ చంటి, కుప్పాల నిరంజన్, దుబ్బ సమ్మయ్య, కొంగోరి సోమరాజు, తడికల చంద్రశేఖర్, సిద్ధి సంతోష్, సిద్ది కిరణ్, గాదంశెట్టి కిషోర్, సృజన, కుకడపు సాయి,పాల్గొన్నారు.

## మిర్చి ధర క్వింటాకు రూ.30 వేలు ఇవ్వాలి

### -బీఆర్ఎస్ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




నష్టాల ఊబిలో కూరుకు పోతున్న మిర్చి రైతులకు కనీస మద్దతు ధర రూ.30 వేలు ప్రకటించి ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎం.డీ జానీ పాషా లు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మిర్చి రైతుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కణితి.రాముడు మాట్లాడుతూ .. మండలంలో మిర్చి వ్యవసాయం ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని, మిర్చి ధర ఒక్కసారిగా తగ్గిపోవడం, సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం తో మిర్చి రైతులు అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మిర్చి ధర క్వింటా కు రూ.30 వేలు మద్దతు ధర ప్రకటించి మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్స్ బొల్లి వెంకటరావు, కాలవ పూర్ణయ్య మరియు పార్టీ నాయకులు అపకా వీర్రాజు ,తునికి కామేశ్వరరావు, వాగే వెంకటేశ్వరరావు, రావులపల్లి పృథ్వీ, భూక్యా చందు, మడకం భూపతి, తంతరపల్లి వెంకటేశ్వరరావు, కుమ్మరికుంట సూర్య, జంగిటి రాము, ఉమ్మినేని నాగరాజు, సోమినేని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యలకు చేరుకోవాలి

ఇల్లందు, మార్చి 5, ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఇల్లందు తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో దన్ సింగ్, ఏటిడిఓ రాధమ్మ, ఎంఈఓ టీవీఎన్ స్వామి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొజ్జాయిగూడెం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరు అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల డా. బన్సీలాల్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దనసరి నాగమణి, హెచ్ఎంలు జగన్, అమర్ సింగ్, శివ, హెచ్ డబ్ల్యు ఓ సునీత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచకవ్రాహన దారుడిపై ఫిర్యాదు

టేకులపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:

తన అత్తను ద్విచక్రవాహనంతో ఢీకొట్టి గాయపర్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని టేకులపల్లి మండలం దాసుతండాకు చెందిన బానోత్ లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం తన అత్త బానోత్ సోటి పించన్ డబ్బులు తీసుకునేందుకు టేకులపల్లి మండల కేంద్రానికి వచ్చి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వస్తు రోడ్డు పక్కన ఉండగా ఇల్లెందు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న ద్విచక్రవాహనదారుడు అతి వేగంగా, అజాగ్రత్తగా వస్తూ ఢీ కొట్టాడు. ఈ ఘటనలో కిందపడిన తన అత్తను పాల్వంచ ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేయించాము. ఆమె కుడికాలు తొడ భాగంలో ఎముక చిట్లిందని చెప్పారు. అందువల్ల ఫిర్యాదు చేయడం ఆలస్యమైంది. ఈ విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారన జరిపి వాహనదారుడిని గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## గాంధీనగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకల

సారపాక, ప్రభాతవార్త :



ఐటీసీ మిషన్ సున్హెర కల్ ఐజీడీ సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని రచన అంగన్‌వాడీ కేంద్రంలో అడ్వాన్స్ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు ఆహ్లాదకరమైన ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం, గత రెండేళ్లుగా అంగన్‌వాడీ పిల్లలకు విశేష సేవలందిస్తున్న కేసరి స్వాతిని అంగన్‌వాడీ టీచర్ రచన సన్మానించారు. ఐజీడీ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రక్తహీనత వల్ల కలిగే సమస్యలను వివరించారు. పోషకాహారం మరియు చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్ రచన ఆటల పోటీల్లో గెలిచిన మహిళలకు మాత్రమే కాకుండా పాల్గొన్న అందిరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ రచన, మాజీ ఎస్ఎంసీ సభ్యులు లక్ష్మినారాయణ, ఐటీసీ మిషన్ సున్హెర కల్ ఐజీడీ సంస్థ నుండి డాక్టర్ ముఖేష్, అనిల్ కుమార్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## పేటలో పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అశ్వారావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**



ప్రగతిశీల మహిళ సంఘం(పిఓడబ్ల్యూ) అరుణోదయ కళాకారుల బృందంతో మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో కంగాల వీరమ్మ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన, మండల కార్యదర్శి కంగాల భూలక్ష్మి, గోకినేపల్లి గంగలు, ప్రజాపంథా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్‌లు మాట్లాడారు. మార్చి 8న కొత్తగూడెంలో జరిగే అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న మహిళ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు మహిళలపై దాడులు తీవ్రతరం అవుతున్నాయని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి మణిపూర్ లాంటి ఘటనలు సృష్టించిందని, పరువు హత్యల పేరుతో ఎక్కడ బడితే అక్కడ విచ్చలవిడిగా మహిళలను, పురుషులను చంపుతున్నారని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నా వివక్షమాత్రం కొనసాగుతూనే ఉందన్నారు. వీటికి వ్యతిరేకంగా మహిళ లోకం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా స్త్రీ పురుష సమానత్వంకై, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంతవరకూ మహిళలంతా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం చిన్నలక్ష్మి, పూనెం శారద, కంగాల సైదమ్మ, కుంజా లక్ష్మి, బాడిస భూదేవి, కొమరం సింగమ్మ, మడివి వెంకటలక్ష్మి, పిట్ట వెంకమ్మ, కొడిమి పార్వతి, కాంతమ్మ, కృష్ణవేణి, నీలిమ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి వివాహిత మృతి

**- శోకసంద్రంలో కుటుంబీకులు**

**దమ్మపేట రూరల్, మార్చి5, ప్రభాతవార్త :**



ప్రభుత్వ టీచర్ అవ్వాలని కలలు కన్న ఆ మహిళ కలలు తీరకముందే కడకు చేరుకుంది. ముక్కుపచ్చలారని ఇద్దరు బాలికలను వదిలి వెళ్ళిపోయింది. అప్పటివరకు స్కూల్‌కు వెళ్ళాలనే పరుగులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఏమైందని తేరుకునే లోపుగానే అంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. కుటుంబీకుల ఆర్తనాదాలు ఆ ప్రాంతంలో మిన్నంటాయి. చివరకు బుధవారం దమ్మపేట పట్టణంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం రంగు భాను భార్య ఐనటువంటి రంగు కోకిల (28) బుధవారం ఉదయం 8.30 నిమిషాల సమయంలో తన నివాసంలోనే విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. అప్పటి వరకు తన ఇద్దరు ఆడపిల్లలను స్కూల్ కు తీసుకువెళ్ళాలని త్వరగా వారికి దుస్తులు వేస్తూ తాను కూడా అదే పాఠశాలకు ఉపాధ్యాయురాలిగా ఉండటం వలన తాను కూడా రెడీ అవుతోంది. ఈ సమయంలో యూనిఫామ్ లాండ్రీ చేసేందుకు ఇంట్లో ఉన్న కరెంట్ ఇస్త్రీ పెట్టె సిద్ధం చేస్తుంది. ఈ క్రమంలో ప్లగ్గుకి తన కుడి చేతి రెండు వ్రేళ్ళు తాకడంతో వెంటనే కరెంట్ షాక్‌కు గురైంది. ఆ సమయంలో తన భర్త భాను ఇంట్లో లేకపోవడం చేత అరుపులు కేకలు ప్రక్కింటి వారికి గట్టిగా వినిపించాయి. దగ్గరలోనే ఉన్న భర్త వచ్చి చూసే సరికి నిర్జీవంతపోవాల్సి వచ్చింది. వెంటనే దగ్గరలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌కు తీసుకువెళ్లి సిపిఆర్ చేసినప్పటికి ఉపయోగం లేదు. వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఉన్నత వైద్యం కోసం ప్రయత్నించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.



**- ఎం.ఏ. బిఇడి పూర్తి చేసి ఉపాధ్యాయురాలు**

**కావాలనే కోరిక**

చిన్నప్పటినుండి నిరుపేద కుటుంభంలో బ్రతికిన కోకిలకు ఎప్పటికైనా ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం పొందాలనే తపన ఉండేదని కుటుంబీకులు కొండపర్వ వెంకటాచారి, సోదరుడు వినోద్ కుమార్ కన్నీటి పర్యాంతమయ్యారు. ఇటీవలే బిఇడి కోర్సు కూడా ఉత్తీర్ణత సాధించింది. తాజాగా ప్రభుత్వ అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు కూడా చేసుకుంది. చిన్ననాటి నుండి కుటుంబానికి భాసటగా ఉంటూ , అందరితో ప్రేమగా వ్యవహరించిందని కుటుంబీకులు కన్నీటి పర్యాంతమయ్యారు. భర్త బైక్ మెకానిక్ గా ఉన్నప్పటికీ చాలా అన్యోన్యంగా దాంపత్యం ఉండేది, గుర్తుగా ఇద్దరు ఆడపిల్లలు కూడా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. పలువురు గ్రామస్థులు కుటుంబీకులను ఓదార్చి సంతాపం వెలిబుచ్చారు.

## ఆదివాసీ గిరిజనులకు సోలార్ లైట్‌లు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, మార్చి 5 ప్రభాతవార్త:**



ఎపికె చెందిన లివింగ్ శాక్రిఫీస్ మినిస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో ఆదివాసీ గిరిజనులకు సోలార్ లైట్‌ను పంపిణీ చేశారు. మండల పరిధిలోని రేగాడ ప్రాంత ఆదివాసీలకు ఒక్కోలైట్ కిట్ రూ.3500లు గల 50 కుటుంబాల వారికి సంస్థ డైరెక్టర్ దేవసహాయం తనయుడు థామస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జక్కుల రాంబాబు, క్రిష్, సామ్యేల్, విన్సీ, రవి, ఎంఎస్‌రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవాలి.. కష్టపడి ఎదగాలి

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, మార్చి 5 ప్రభాతవార్త:**



ఆధునిక సమాజంలో మహిళలు అబలలు కాదు సబలలు అనిపించుకోవడానికి ఇప్పటి నుండే చదువుపై మమకారంతో ఇష్టపడి చదవాలని, కష్టపడి పైకి ఎదగాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల, పార్కెలగండి ఆశ్రమ పాఠశాలల్లో జరిగిన కెరీర్ గైడెన్స్, పరీక్షలపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు మనోధైర్యం కల్పించి పలు సూచనలు చేశారు. పరీక్షలకు ప్రశాంతంగా, మానసికంగా, నిశ్చలంగా ఉండి ఇష్టంతో చదవాలని అన్నారు. పరీక్షలు అనగానే ఆందోళన అయోమయానికి గురికాకుండా దృఢ సంకల్పంతో పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఉన్నత లక్ష్యాలు సాధించి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా విద్యనేర్పిన గురువుల పేరు నిలిపే విధంగా విజయాలను సాధించాలన్నారు. ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, ఫైల్స్, పెన్నులు, పుస్తకాలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరమైన పనులకు ఇసుక రవాణా కూపన్‌లు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 5 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వపరమైన నిర్మాణాల నిమిత్తం అవసరమైన ఇసుకను రవాణా చేయుటకు తహశీల్దార్ కార్యాలయం నుండి కూపన్‌లు జారీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ కృష్ణప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద చేయు పనులైన పలు సిసి రోడ్లు, డ్రైనేజీ, అంగన్‌వాడీ భవనాల ప్రహరీ, ప్రభుత్వ పాఠశాలల ప్రహరి, కిచెన్ షెడ్లు వంటి ప్రభుత్వపరమైన పనులకు అవసరమైన ఇసుక కూపన్‌లు సంబంధిత ట్రాక్టర్ నెంబర్, ఎన్ఆర్ఇజిఎస్ వర్క్ ఐడి, ఇసుక ఎక్కడి నుండి ఎక్కడకి తోలుతున్నది, ఏ పని మీద ఇసుక రవాణా జరుగుతున్నది వంటి వివరాలతో పాటు ఇసుక ఉన్న గ్రామం యొక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎన్ఆర్ఇజిఎస్ పని జరుగు గ్రామం యొక్క గ్రామ కార్యదర్శి ల ధృవీకరణలతో తహశీల్దార్ సంతకంతో ఇసుక కూపన్ జారీ చేయడం జరుగుతుందని వివరించారు.




## సుబ్బారావుకు ఘన నివాళి

**దమ్మపేట, ఏజెన్సీ, మార్చి 5 ప్రభాత వార్త :**



దమ్మపేట అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సుబ్బారావుకు ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం మాట్లాడుతూ సుబ్బారావు మృతి తీరని లోటని ఆయన దమ్మపేట అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఎంతో సహాయ సహకారాలదించారని, ఆయన అయ్యప్ప స్వామి దేవాలయానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు అవగాహన

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాతరెడ్డిగూడెం పంచాయతీకి 53 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి కాగా సంబంధిత లబ్దిదారులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో నమూనా ఇళ్ళు కూడా చూపించి ఒక్కో ఇంటికి రూ.5లక్షలు నాలుగు విడతల్లో నిధులు విడుదల అవుతాయని అందులో బేస్‌మెంట్ లెవల్ కు రూ.1లక్ష, లెంటర్ లెవల్ రూ.1లక్ష, స్లాబ్ పడిన తరువాత రూ.2లక్షలు ఇళ్ళ మొత్తం పూర్తి అయిన తరువాత రంగులు వేసి, బాత్‌రూమ్ కట్టిన తరువాత చివరి విడత రూ.1లక్ష ఇవ్వడం జరుగుతుందని అవగాహన కల్పించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మించుకుంటే డబ్బులు వెంటనే వస్తాయని తెలిపారు. అనంతరం ఇళ్ళ నిర్మాణం కోసం ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సోయం ప్రసాదరావు, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ ఎఇ రాము, పంచాయతీ సెక్రటరీ పర్స సబిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**- కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**

**అశ్వారావుపేట రూరల్, మార్చి 5 ప్రభాతవార్త:**

ఇంటర్ మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలో వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రాల్లో పరీక్ష వ్రాసేందుకు నిర్ణీత సమయం కంటే ముందుగానే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద నోటీస్ బోర్డులో ఏర్పాటు చేసిన హాల్‌టికెట్ నెంబర్‌లను పరిశీలించి కేంద్రంలోని తమ తమ పరీక్ష జరుగు గదికి విద్యార్థులు చేరుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపధ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించి పటిష్ట చర్యలు చేపట్టారు. కాగా తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు మూడు కేంద్రాలకు గాను 794 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 760 మంది హాజరు కాగా 34 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం



*కారేపల్లి: మార్చి 5 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు . బుధవారం కారేపల్లి మండల కేంద్రంలో రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చాయని ,అమలు చేయడంలో మాత్రం అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. నరేంద్ర మోడీ నిరుద్యోగులకు, రైతులకు ఎన్నో హామీలను ఇచ్చి మరిచారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు,420 హామీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు 2500 సహకారం వంటివి అనేక నిబంధనలు పెట్టి ఏవీ అమలు చేయకుండా చేసే ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజలను చైతన్య పరిచి పోరాడుతుందని, సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ప్రజలు సమరశీల పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర ,మండల నాయకులు కొండబోయిన ఉమావతి , వల్లభనేని మురళి, సురభాగ ధనమ్మ, కేశగాని ఉపేందర్, బానోత్ కిషన్, ధరావత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం 24 మంది గైర్హాజర్



*కారేపల్లి మార్చి 5 ప్రభాతవార్త:*

సింగరేణి మండలంలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం లో 251 విద్యార్థులకు 237 విద్యార్థులు హాజరయ్యారని సి ఎస్ వనిత తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్లో211 విద్యార్థులకు 201 మంది హాజరై పరీక్ష రాశారని తెలిపారు. రెండు సెంటర్లలో కలిపి మొత్తం 24 మంది విద్యార్థులు గైరహాజరయ్యారని తెలిపారు.

## సతి డబ్బులు ఇవ్వలేదని.. పతి ఆత్మహత్య,,

*క్రైమ్ ఖమ్మం మార్చి 5 ప్రభాతవార్త*

మద్యం తాగొద్దని ఎంత వారించినా మొండి కేశాడు, ఏ పని చేయ కుండా సోమరిపోతుగా తిరుగుతున్నాడు, నిత్యం మద్యానికి బానిసై ఇంట్లో భార్యతో గొడవ పడుతూ కాలం గడుపుతున్నాడు, చివరకు సతి డబ్బులు ఇవ్వలేదని పతి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది, పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ని రామన్నపేట కాలనీ ఖమ్మం కు చెందిన షేక్ కాసీం (38) అనే వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు, గత కొంతకాలంగా మద్యం తాగుతూ భార్యను డబ్బులు అడుగుతు ఇవ్వకపోవడం తో వంట గదిలో ఉన్న అతను పడక గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని ఎంత పిలిచినా బయటికి రాలేదు, దీంతో భార్య బంధువుల సహాయంతో గదిలోకి వెళ్లి ఫ్యానుకు వేలాడుతున్న అతనిడిని కింద దింపి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాత్రి 11 గంటల తన భర్త మృతి చెందాడని భార్య షేక్ పరజాన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

## కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

*ఖమ్మం, మార్చి 05, ప్రభాతవార్త*

కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఆధ్యాత్మిక కేంద్రాల వద్ద సిసి కెమెరాలు తప్పనిసరి: ఎస్ఐ

*కారేపల్లి, మార్చి5 ప్రభాతవార్త*



మ్తండలంలోని ఆధ్యాత్మిక కేంద్రాలైన ప్రార్థన స్థలాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కారేపల్లి ఎస్సై నార్లాపురం రాజారాం తెలిపారు. బుధవారం కారేపల్లి లోని పోలీస్ స్టేషన్లో ఎస్సై మాట్లాడుతూ దేవాలయం, చర్చి, మసీదులలో నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఆయా ప్రార్థన స్థలాల సంరక్షణ కొరకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. సమస్యలు జటిలమైతే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని వీటన్నింటిని ముందుగానే గ్రహించి నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లేకపోతే సమస్య ఎదురైనప్పుడు ఆయా ప్రార్థన స్థలాల నిర్వాహకులపై చట్టపరంగా కేసులు నమోదు చేయవలసి వస్తుందన్నారు. సామాజిక మాధ్యమాలలో సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ చేసే పోస్టుల కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని, సమాచారం పోస్ట్ చేసే గ్రూపు సభ్యులతో పాటు అడ్మిన్ సైతం జాగ్రత్త వహించాల్సి ఉంటుందన్నారు. రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రెవిన్యూ ఉద్యోగుల సమస్యలకు బాసటగా సంఘం

## రెవిన్యూ ఉద్యోగుల క్యాలెండర్ పంపిణీ



*కారేపల్లి, మార్చి5 ప్రభాతవార్త :*

రెవిన్యూ ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కై రెవిన్యూ ఉద్యోగుల సంఘం బాసటగా నిలుస్తుందని జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సునీల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దొడ్డ పుల్లయ్య అన్నారుబుధవారం సింగరేణి మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు, క్యాలెండర్, డైరీ లను ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న రెవిన్యూ ఉద్యోగులకు సంఘం అండగా ఎప్పుడూ ఉంటుందన్నారు. గతంలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించిన ఘనత సంఘానికి ఉందన్నారు. నిబద్ధత నిజాయితీతో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ రెవిన్యూ ఉద్యోగులు తమ యొక్క గుర్తింపును చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల డిప్యూటీ తహశీల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ నరసింహారావు, సిబ్బంది వెంకట్, కవిత, రమదేవి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుపై అవగాహన

*నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు పొదుపుపై ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం, మునగాల, మోతె మండలాల కౌన్సిలర్ లు కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణలు బుధవారం ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుటుంబంలో వృధా ఖర్చులు తగ్గించుకొని రోజుకు కొంతమేర పొదుపు చేసుకునే విధంగా అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యపరమైన విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# మహిళా న్యాయవాదుల ఉపన్యాస పోటీలు విజయవంతం

*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వినింగ్ కమిటీ పిలుపు మేరకు 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నాడు విజయవంతం అయ్యాయి. కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాలులో జి.కె.అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన 30 మంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. గాదె సునంద స్వాగతం పలికిన ఈ పోటీలను రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కన్వినర్ చందాల శైలజ, రాష్ట్ర కో కన్వీనర్ వై.మంజులత ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ఎన్.



ప్రతిభ కూడా పాల్గొన్న ఈ పోటీలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యురాలు అడపాల కస్తూరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆర్తి మక్కడ్ కు ప్రథమ, జి.నాగస్రవంతి కి ద్వితీయ, కె.ఆర్.వి. నీలవేణికి తృతీయ బహుమతులు లభించాయి. కాగా మొదటి మూడు స్థానాలతో సమాంతరంగా పోటీ పడిన ఎన్.ఉషారాణి, జి.శాంత, దాసరి కవిత, ఎం.సంధ్య లకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. లా విద్యార్థిని పి. శరణ్య, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లావణ్యలకు కూడా కన్సోలేషన్ బహుమతులు లభించాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.శివరాం ప్రసాద్, జిలా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. సత్యనారాయణ, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా నాయకులు పి.కిషన్ రావు, కె.పురుషోత్తం రావు, కె.పుల్లయ్య, ఆర్.రామారావు, డి.రవి కుమార్, జి.కాంతయ్య, , ఎం.డి.సాదిక్ పాషా తదితరులు విజేతలకు, అతిథులకు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ. రవి కుమార్, పి. రామారావు, టి.రమేష్ తదితరులు సహకరించారు. దాసరి కవిత వందన సమర్పణ చేసారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పాఠకులకు బాసటగా నిలిచిన సిఐ.శ్రీనివాసచారి

### శాఖ గ్రంథాలయానికి స్టడీ చైర్స్, వాటర్ కూలర్ వితరణ

కూసుమంచి, మార్చి 5 (ప్రభాతవార్త ) :



కూసుమంచి గ్రామ శాఖ గ్రంథాలయంలో నిత్యం చదువరులు వచ్చి వార్త పత్రికలు పుస్తక పఠనం చేస్తూ ఉంటారు. నిరుద్యోగులు పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో సన్నద్ధమోతు ఉంటారు. నిరుద్యోగ పాఠకులకు పలు పోటీ పరిక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు బాసటగా హైదరాబాద్లో సుల్తాన్ బజార్, కోటి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సోమవరపు.శ్రీనివాసాచారి నిలిచారు. కూసుమంచి గ్రామంలో బాల్యం నుండి డిగ్రీ వరకు చదువుకున్న అయన ప్రస్తుతం పోలీసు డిపార్ట్మెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సుల్తాన్ బజార్ హైదరాబాద్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఇక్కడ గ్రందాలయంలో పలు పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న యువతకు గతంలో మేము సైతం అనే సామాజిక మాధ్యమ గ్రూపు నుండి పలు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న యువత ముందుకు వచ్చి సుమారు లక్ష రూపాయల విలువగల పోటీ పరీక్షలకు చెందిన పుస్తకాలు, స్టడీచైర్లు బుధవారం ఇప్పించారు. కాగా ప్రస్తుతం స్టడీ చైర్లు కొన్ని శిథిలావస్తకు చేరడం, సరిపోను లేకపోవడంతో మేముసైతం కూసుమంచి యువత సభ్యులు రవీంద్రనాథ్ టాగోర్ విజ్ఞప్తి మేరకు సామజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సిఐ శ్రీనివాసా చారి తక్షణమే స్పందించి సుమారు 25000 రూపాయల విలువగల స్టడీచైర్లు,ప్యాడ్ లు లైబ్రరీయన్ లలిత సమక్షంలో అందజేశారు.అంతేగాక మరో మూడు రోజుల్లో పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు . దీనితో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత, గ్రామస్థులు, పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సిఐ శ్రీనివాసాచారి మాట్లాడుతూ,ఇదే గ్రంథాలయంలో ,స్థానిక ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి ఆసక్తి ఉన్న విద్యార్థులకు సదుపాయాలు మేముసైతం కూసుమంచి యువత తరపున అందించటం సంతోషంగా ఉంది అని చదివేఅభిరుచి,కష్టపడే మనస్తత్వం ఉన్న విద్యార్థులకు చేయూత ఇవ్వటం బాధ్యత అని తెలిపారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ వర్దంతి సభను జయప్రదం చేయండి...



కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

మిత, అతి వాదులకు వ్యతిరేకంగా ప్రజాపంథా కై పోరు సలిపిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ,వర్ధంతి సభను సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 11గంటలకు ఖమ్మంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ,కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వీ రాకేష్ బుధవారం కోరారు.కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో రవన్న వర్ధంతి సభ వాల్ పోస్టర్స్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు చల్ల రాజు, పగిడిపల్లి సర్వయ్య, వీరయ్య, కంకటి రమేష్, కోటయ్య, సురేష్, వెంకులు, లక్ష్మీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సభ్యులకు స్వయం సిద్ద రుణాలను అందచేస్తాం



నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘాల వ్యక్తిగత సభ్యులకు స్వయం సిద్ద రుణాలను అందచేస్తున్నట్లు ఎస్బిఐ రీజనల్ మేనేజర్ లింగస్వామి వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి ఎస్బిఐశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్బిఐ రీజనల్ మేనేజర్ లింగస్వామి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అందచేస్తున్న రుణాల గురించి వివరించి చెప్పారు. అలాగే, సిసిలకు, వివోఏలకు ఆయన బహుమతులను అందచేసారు. ఈ మెడికల్ క్యాంప్లో 50మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్బిఐశాఖ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ ఎం.సత్యం, సర్వీస్ మేనేజర్ బి.బాలజ్యోతి, బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

ప్రస్తుత వేసవికాలంలో ప్రజలు మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓ ఆశాలత అధికారులను ఆదేశించారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వేసవిలో మంచినీటి ఎద్దడి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పనుల కల్పన, ఇంటి పన్నుల వసూళ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై కూసుమంచి, నేలకొండపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపివో ఆశాలత మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రైతు వారి వ్యవసాయ పనులు ముగుస్తున్న సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. వంద రోజులపాటు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకునేందుకు సరైన అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో పెండింగ్ లో ఉన్న ఇంటి పన్నుల బకాయిల వసూళ్లను సత్వరమే పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని, ప్రజలు ఎటువంటి వ్యాధులకు గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్పిఓ రాంబాబు, ఎంపీడీవో ఎం. యర్ర య్యా ఎంపీఓ శివ, కూసుమంచి ఎంపిడివో, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కూసుమంచి మార్చి 5 ( ప్రభాతవార్త ) :

కారుని అతివేగంగా నడిపి తన తమ్ముడి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గట్టుసింగారం గ్రామానికి చెందిన తోడేటి కృష్ణ కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఫిబ్రవరి 27న గట్టుసింగారం గ్రామం నుంచి కోక్య తండా లో జరుగు ఫంక్షన్కు హాజరయ్యేందుకు తోడేటి నరేష్ (28), రెడ్డి బోయిన సాయి కారులో బయలుదేరారు. రాత్రి 11:30 గంటల సమయంలో సాయి కారును అతివేగంగా నడుపుతూ హైవే డివైడర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తోడేటి నరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే నరేష్ను ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు. ఆ రోజు నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నరేష్ బుధవారం తుది శ్వాస విడిచాడు. తన తమ్ముడి మరణానికి సాయి అతివేగంగా కారు నడపడమే కారణమని నరేష్ అన్న తోడేటి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దివ్యాంగులకు బ్యాంక్ రుణాలు ఇప్పించండి



నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

వ్యాపార నైపుణ్యం శిక్షణ పొందిన 105 మంది దివ్యాంగులకు బ్యాంక్ల ద్వారా రుణాలు మంజూర్ చేయాలని, పైనంపల్లి గ్రామం వద్ద గల జాతీయ రహదారి పైన ఉన్న టోల్గేట్కు ఇరుప్రక్కల దివ్యాంగులు క్యాంటీన్ స్టాల్స్ ఏర్పాటు కొరకు స్థలం కేటాయించాలని, టోల్గేట్లో అర్హత కల్గిన దివ్యాంగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి (టిడిజేఏసి) రాష్ట్ర అధ్యక్షుడు పివి చలమయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఖమ్మం నందు జిల్లా కలక్టర్ ముజమ్మిల్ఖాన్కు ఆయన వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన జిల్లా కలక్టర్ ముజమ్మిల్ఖాన్ దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు గడిపూడి భాస్కరరావు, కొరివి వీరన్న, బాకీ రామకృష్ణ, స్వామి నాగరాజు, పుల్లయ్యతో పాటు మరొక 70మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## సిహెచ్సిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి



నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

నేలకొండపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్సి) నందు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంగళకు ఆయన వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ హస్పిటల్కు వచ్చే రోగులకు ఎక్రే, ఈసిజి, ల్యాబ్ వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం పరిధిలోని నేలకొండపల్లి సిహెచ్సిలో కుక్కకాటుకి, పాముకాటుకి ఇంజక్షన్లు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఆయన చెప్పారు. అలాగే, గర్భిణీస్త్రీలకు స్కానింగ్, ఈజిజీలు, ఎక్రే ల్యాంబ్ సౌకర్యం కల్పించకపోవడం ప్రజాపాలనకు నిదర్శనమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సమస్యల పరిష్కారం చేయడంతో పాటు వంద పడకల హస్పిటల్గా అభివృద్ది పర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి నాయకులు తొగాటి నాగాచారీ, ఎలిగేటి గిరి, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:





జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయితే.. సమగ్ర అభివృద్ధి మీ బాధ్యత అని టీఎన్జీవోస్ నాయకులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకను గుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణ ను ప్రవేశపెట్టడానికి, విస్తరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరఫున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య, జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి

## ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి: దయాకర్‌రెడ్డి

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:



పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిది హాజరై దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, దారావత్ రామమూర్తి నాయక్, అంబటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

# క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటుపిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లుకలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి 05, ప్రభాత వార్త :





క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మార్చి నెలాఖరు లోపు పీఎం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ డా.శ్రీజ







ఖమ్మం, మార్చి 05, ప్రభాత వార్త :

మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# పిహెచ్‌సిను సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల సూపర్‌వైజర్



తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల సూపర్‌వైజర్ వెంకట రమణ సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట రమణ పిహెచ్‌సి సిబ్బందికి వ్యాక్సినేషన్ కోసం వచ్చిన తల్లులకు వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా పిహెచ్‌సిలో వ్యాక్సిన్ నిల్వల పాయింట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలకొడిమలో కాలువను పరిశీలించిన అధికారులు



తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని బస్వాపురం మేజర్‌ను తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఏఓ ఎండి. తాజుద్దీన్, తల్లాడ ఎన్ఎస్‌పి డిఇఇ శ్రీనివాసరావులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మాట్లాడి సాగర్ కాలువకు నీరు విడుదల చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో జాప్యంతో జరిగితే తమను సంప్రదించాలని, పంటలు ఎండిపోకుండా సాగర్ నీరు సరఫరా చేస్తామని అధికారులు రైతులకు హామి ఇచ్చారు.